**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

**ఫోన్ నెం : 9885315759**



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి: 03 సంచిక: 38 ఎడిటర్: చింతమనేని అనిల్ కుమార్ శుక్రవారం జూన్ 27 2025 పేజీలు: 8 వెల: రూ. 3/-

Vijayawada, Visakhapatnam, Ongole, Chittoor, Kadapa, Tirupati kurnool, Nandyal, Hyderabad, Anantapur,


## బ్లాక్ బాక్స్ డేటా డౌన్‌లోడ్

ప్రమాద కారణాలు తెలిసే ఛాన్స్

సీవీఆర్, ఎఫ్‌డీఆర్ డేటాను విశ్లేషిస్తున్న ఏఏఐబి నిపుణులు



2

## టోల్ వసూలు చేసే ఉద్దేశమే లేదు

తప్పుడు వార్తా కథనాలు ప్రసారం చేయడం తగదు

కేంద్రం ప్రకటన విడుదల

ఎక్స్‌లో వివరణ ఇచ్చిన ఎన్‌హెచ్ఏఐ



6



# పర్యటనల్లో ఏం జరుగుతోంది

పల్నాడు పర్యటనపై కొనసాగుతోన్న వివాదం

వృద్ధుడి మృతిపై కేసు నమోదు

భద్రతా సిబ్బంది చర్యలకు నాయకుడు బాధ్యత వహించాలా

రాజకీయంగా వైసీపీ అధినేత ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందా

ప్రతిపక్ష పార్టీలు రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశం ఉందా

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఇటీవలి పల్నాడు పర్యటనపై వివాదం కొనసాగుతోంది. మొదట పర్యటనకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. తర్వాత ఆంక్షలతో కూడిన అనుమతి ఇచ్చారు. అయితే ఈ పర్యటనలో ఓ యువకుడు రప్ప.. రప్ప నరుకుతా అని ప్లకార్డు ప్రదర్శించాడు. దానిపై అధికార, విపక్ష పార్టీల మధ్య రచ్చ జరుగుతుండగానే ఓ వృద్ధుడు కాన్వాయ్ కారుకింద పడి మరణించడం.. తర్వాత వృద్ధుడు పడింది జగన్ కారే అని వీడియోలు బయటకు రావడం వివాదాస్పదమైంది. ఈ ఘటనకు సంబంధించి జగన్‌పై ఏపీ పోలీసులు ఏ2గా పేర్కొనడం రాజకీయ, న్యాయ చర్చలకు దారితీసింది.జగన్ కాన్వాయ్ కింద వృద్ధుడు పడి మరణించడం ద్వారా జగన్‌మోహన్ రెడ్డి కాన్వాయ్‌పై ఆరోపణలు రావడం జరిగింది.

**గుంటూరు, జూన్ 26,**
జగన్ పర్యటనలో ఇద్దరు కాదు ముగ్గురు చనిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి కొద్ది రోజుల కిందట పల్నాడు జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఓ వైసిపి నేత విగ్రహ ఆవిష్కరణకు గాను ఆయన పోలీస్ ఆంక్షలు నడుమ తాడేపల్లి నుంచి బయలుదేరారు. కానీ భారీ కాన్వాయ్ తో పాటు భారీ జన సమీకరణ నడుమ జగన్ పర్యటన సాగింది. ఈ క్రమంలో జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీకొని సింగయ్య అనే వృద్ధుడు చనిపోయాడు. మరో వ్యక్తి అపస్మారక స్థితికి చేరుకొని.. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తాజాగా మూడో మృతి వెలుగులోకి వచ్చింది. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన యువకుడిని ఆసుపత్రికి తరలించే క్రమంలో అంబులెన్స్ గంటసేపు జగన్ పర్యటనలో ఆగిపోవడంతో అతను చనిపోయాడు.తాజాగా ఆ యువకుడి తండ్రి విలపిస్తూ చెప్పిన మాటలు ఓ వీడియోలో వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ర్యాలీ సమయంలో అంబులెన్స్‌కు దారి

మిగతా 2లో

# ఇక ఉమా వంతేనా...


సోషల్ మీడియా ప్రచారం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ

ఫేక్ ప్రచారాలు అంటూ ఎక్స్‌లో పోస్ట్

సొంత పార్టీ నేతలే చేస్తున్నారని మాజీ మంత్రి అనుమానం

విచారణ జరపాలని పోలీసులకు ఫిర్యాదు

అటెన్షన్ కోసమే ఆరోపిస్తున్నారని మరో వర్గం వాదన



**విజయవాడ, జూన్ 26,** టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా పార్టీ మారతారన్న ప్రచారం ఇప్పుడు ఉమ్మడి కృష్ణా జిల్లాలో హాట్ హాట్‌గా నడుస్తోంది. పార్టీ మారతారన్నది ఒక ఎత్తయితే?. ఏకంగా వైసీపీలో చేరబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఊదరగొట్టడం కలకలం రేపుతోంది. ఆ ప్రచారానికి ఉక్కిరి బిక్కిరయిన ఉమా? చివరికి స్పందించి ఖండించాల్సి వచ్చిందంటే? పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. టీడీపీకి అత్యంత లాయల్ అన్న పేరుంది దేవినేనికి. 2014-19 మధ్య చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా కూడా పనిచేశారాయన. 2019 ఎన్నికల్లో తొలిసారి ఓటమి చవిచూసిన ఉమా 2024లో టీడీపీ టికెట్ కూడా తెచ్చుకోలేకపోయారు. 2019లో

మిగతా 2లో

## 'తొలి అడుగు'లో ఎమ్మెల్యేలకు అవమానం

ప్రోటోకాల్ విధానంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాస్తా

ఉపసభాపతి రఘురామకృష్ణరాజు



2

## పార్లమెంట్ కన్నా రాజ్యాంగమే అత్యున్నతమైంది

నాకు ఆర్కిటెక్ట్ కావాలని ఉండేది

మా నాన్న కోరికను నెరవేర్చేందుకే న్యాయవాది అయ్యాను

సీజేఐ జస్టిస్ గవాయ్‌ను సత్కరించిన బార్ సభ్యులు



3

## రాజధాని అమరావతిలో ఫోర్ స్టార్ లగ్జరీ హోటల్

తిరుపతిలో ఫైవ్‌స్టార్ హోటల్

టూరిజం పాలసీ ప్రకారం ప్రోత్సహకాలు

రూ.145 కోట్ల పెట్టుబడితో నిర్మాణం

ప్రభుత్వ ఆమోదం



3

## తిరుమలపై గేమింగ్ యాప్

జనసేన నేత ఫిర్యాదు

చర్యలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ ఆదేశం



3


## పర్యాటకరంగంలో యువతకు ఉపాధి

కల సాకారం దిశగా ముందుకెళ్తున్నాం

పర్యాటకానికి అత్యంత ప్రాధాన్యత

డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాభివృద్ధి పరుగులు

అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపనలో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



2

రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి ప్రాజెక్టుకు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. పుష్కర ఘాట్ వద్ద రూ.94.44 కోట్ల వ్యయంతో అఖండ గోదావరి ప్రాజెక్టును చేపట్టారు. దీంతో చారిత్రక నగరం రాజమహేంద్రవరం ఇకపై పర్యాటక శోభను సంతరించుకోనుంది. పుష్కరాల నాటికి ఇది పూర్తి కానుంది.

## లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీలు

వ్యూహాత్మకంగా 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0'

స్పేస్ పాలసీ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

రూ.25 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో స్పేస్ పాలసీ

ప్రత్యక్షంగా 5 వేలు, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి



**అమరావతి:**
స్పేస్ పాలసీపైసీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. స్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలపడంతో పాటు, రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఏపీ స్పేస్ పాలసీ 4.0ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. పెట్టుబడుల లక్ష్యం నెరవేరితే ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపారు. అలాగే 2025 - 2035 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను

మిగతా 2లో

## అంతరిక్ష చరిత్రలో సరికొత్త రికార్డ్

చరిత్ర సృష్టించిన శుభాంశు శుక్లా

ఐఎస్ఎస్‌కు వెళ్లిన తొలి భారతీయుడిగా రికార్డు



2

## తొలి అడుగు'లో ఎమ్మెల్యేలకు అవమానం

అమరావతి: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యేలకు అవమానం జరిగిందని ఉపసభాపతి రఘు రామకృష్ణమరాజు తెలిపారు. కలెక్టర్ కంటే ఎమ్మెల్యే ప్రోటోకాల్ పెద్దదన్నారు. ఈ విషయాన్ని గమనించకుండా కలెక్టర్, ఎస్పీ, ఎంపీని ఒక టేబుల్ మీద కూర్చోబెట్టి, మరో టేబుల్ వద్ద కార్పొరేషన్ డైరెక్టర్లతో కలిపి ఎమ్మెల్యేలను కూర్చోపెట్టారని వెల్లడించారు. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు నేతృత్వంలో జరిగిన పిటిషన్ల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రోటోకాల్ నిబంధనలు సరిగా పాటించలేదని రఘురామ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ కార్యక్రమానికి స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లను కూడా ఆహ్వానించాలన్నారు. ఎమ్మెల్యేలకు జరిగిన అవమానంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాస్తానని అన్నారు. ఇది మొదటి తప్పుగా భావిస్తున్నానని తెలిపారు. కార్యక్రమానికి తాను వెళ్లలేదని, వెళ్లి ఉంటే మాత్రం సీటింగ్ విధానం చూసి బయటకు వచ్చేసేవాడినని పేర్కొన్నారు. చాలా మంది ఎమ్మెల్యేలు తమకు అవమానం జరిగింది అని తనతో చెప్పుకున్నారు కాబట్టే తాను మాట్లాడుతున్నానని అన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘన ప్రభుత్వ పెద్దలకు తెలిసే జరిగిందో, లేదో తనకు తెలియదన్నారు.

## బ్లాక్ బాక్స్ డేటా డౌన్‌లోడ్

ఢిల్లీ: అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన దర్యాప్తులో పురోగతి సాధించింది. ఢిల్లీలోని ఏఏఐబీ ల్యాబ్ బ్లాక్‌బాక్స్ డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసింది. ఈ మేరకు విమానయాన మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన చేసింది. సీవీఆర్, ఎఫ్‌డీఆర్ డేటాను నిపుణులు విశ్లేషిస్తున్నారు. దీంతో బ్లాక్ బాక్స్ డేటా ద్వారా ప్రమాద సమయంలో ఏం జరిగిందనే విషయం తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడనుంది. అలాగే ప్రమాదానికి గల కారణాలు కూడా తెలుసుకోవచ్చు. భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు బ్లాక్‌బాక్స్ డేటా విశ్లేషణ ఉపకరించనుందని పౌర విమానయాన శాఖ తెలిపింది.

## పర్యాటకరంగంలో యువతకు ఉపాధి

రాజమహేంద్రవరం: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్నో ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలిపారు. ఏపీలో ప్రాజెక్టుల రూపకల్పనకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం ఆనందదాయకమని చెప్పారు. ప్రధాని నాయకత్వంలో దేశంలో పర్యాటకం అభివృద్ధి వేగవంతమైందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి పరుగులు పెడుతోందని గజేంద్రసింగ్ షెకావత్ వివరించారు. పెద్దఎత్తున మౌలిక సదుపాయాల కల్పనతో పర్యాటకులను మరింత ఆకర్షించే ప్రక్రియ కొనసాగుతోందని షెకావత్ తెలిపారు. సందర్శకులకు మంచి వసతి, ఆహారం, సులభతర రవాణా కీలకమని చెప్పారు. వారికి మరిన్ని వసతులు కల్పించడంలో వేగంగా ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. పర్యాటక ఆతిథ్యానికి భారతదేశం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని షెకావత్ వెల్లడించారు. రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తీరం వెంబడి నాగరికత, భాష అన్నీ పెరుగుతాయని చెప్పారు. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మకు, ఆదికవి నన్నయ్యతో పాటు ఎంతోమంది కళాకారులకు జన్మనిచ్చిన నేల ఇది అని గుర్తు చేశారు. ఎంతోకాలంగా ఉన్న కలను సాకారం చేసే దిశగా ముందుకెళ్లడం ఆనందదాయకమని పవన్ వెల్లడించారు. 'డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే అభివృద్ధి సాధ్యమని ఆనాడు చెప్పాం. ప్రజలు మాపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారు. వికసిత్ భారత్‌లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ ఒక భాగం. అమరావతి, పోలవరం ఇలా అన్నింటిలో కేంద్రం సహకారం అందిస్తోంది. అనేక పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకుంటున్నాం. చారిత్రక ప్రాధాన్యత గుర్తించి అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సాయమందిస్తోంది. హెరిటేజ్ జిల్లాగా రాజమహేంద్రవరం గుర్తింపునకు నా వంతుగా కృషిచేస్తా. రాజమహేంద్రవరాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు ఆస్కారముందని' ఎంపీ పురందేశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, ఎంపీ పురందేశ్వరితో పాటు పాల్గొన్నారు.

## అంతరిక్ష చరిత్రలో సరికొత్త రికార్డ్

ఢిల్లీ: భారత అంతరిక్ష చరిత్రలో వ్యోమగామి శుభాంశు శుక్లా సరికొత్త రికార్డ్ సృష్టించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా రికార్డులకెక్కారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో డ్రాగన్ వ్యోమనౌక అనుసంధానమయ్యే డాకింగ్ ఘట్టం విజయవంతమైంది. దీంతో శుభాంశు శుక్లా తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ అభినందనలు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలా ఒక నిమిషానికి ఫ్లోరిడాలోని నాసా కెన్నడీ అంతరిక్ష ప్రయోగం కేంద్రం నుంచి నింగిలోకి దూసుకెళ్లిన డ్రాగన్ వ్యోమనౌక 28గంటలు ప్రయాణించి ఐఎస్ఎస్‌కు చేరుకుంది. యాక్సియం-4 మిషన్‌కు సంబంధించిన డాకింగ్ ప్రక్రియ పూర్తయినప్పటికీ నలుగురు వ్యోమగాములు వెంటనే ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించలేదు. కొద్దిసేపు డ్రాగన్ వ్యోమనౌకలో తనిఖీలు, సర్దుబాట్లు చేశారు. ఐఎస్ఎస్, డ్రాగన్ వ్యోమనౌకలో పీడనం ఒకేతీరులో ఉండేలా వ్యోమగాములు చేశారు. లీకేజీలేమైనా ఉన్నాయా అని పరిశీలించారు. ఆ తర్వాతే శుభాంశు బృందం అంతర్జాతీయ అంతరిక్ష ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించింది.

# పర్యటనల్లో ఏం జరుగుతోంది...

ఇచ్చి ఉంటే తమ కుమారుడి ప్రాణాలు దక్కేవని మృతుడి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ముప్పాళ్ళకు చెందిన మధు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సత్తెనపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అతనికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు వైద్యులు నిర్ధారించారు. మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ లో గుంటూరు తరలిస్తున్న సమయంలో జగన్ పర్యటనలో చిక్కుకున్నారు. దీంతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. దాదాపు గంటసేపు అంబులెన్స్ ట్రాఫిక్ లో ఇరుక్కుంది. తరువాతే మధును గుంటూరుకు తరలించారు. ఈనెల 19న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధు మృతి చెందాడు. అయితే సకాలంలో ఆసుపత్రిలో చేర్పించకపోవడం వల్లే ఆయన మృతి చెందారని వైద్యులు చెబుతున్నారు. దీంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. జగన్ సత్తెనపల్లి ర్యాలీలో పాల్గొన్న జయవర్ధన్ రెడ్డి అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. మరోవైపు సింగయ్య సైతం జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు మధు సైతం జగన్ కాన్వాయ్ వల్లే చనిపోయాడని తెలియడం ఆందోళన కలిగిస్తోంది. కాగా బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ పరామర్శించారు. ముగ్గురు ప్రాణాలను బలిగొన్నారని జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌పీసీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఇటీవలి పల్నాడు పర్యటనపై వివాదం కొనసాగుతోంది. మొదట పర్యటనకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. తర్వాత ఆంక్షలతో కూడిన అనుమతి ఇచ్చారు. అయితే ఈ పర్యటనలో ఓ యువకుడు రప్ప.. రప్ప నరుకుతా అని ప్లకార్డు ప్రదర్శించాడు. దానిపై అధికార, విపక్ష పార్టీల మధ్య రచ్చ జరుగుతుండగానే ఓ వృద్ధుడు కాన్వాయ్ కారుకింద పడి మరణించడం.. తర్వాత వృద్ధుడు పడింది జగన్ కారే అని వీడియోలు బయటకు రావడం వివాదాస్పదమైంది. ఈ ఘటనకు సంబంధించి జగన్‌పై ఏపీ పోలీసులు ఏ2గా పేర్కొనడం రాజకీయ, న్యాయ చర్చలకు దారితీసింది. జగన్ కాన్వాయ్ కింద వృద్ధుడు పడి మరణించడం ద్వారా జగన్‌మోహన్ రెడ్డి కాన్వాయ్‌పై ఆరోపణలు రావడం జరిగింది. న్యాయపరంగా, ఒక నాయకుడు తన కాన్వాయ్‌లోని వాహనాల చర్యలకు ఎంతవరకు బాధ్యత వహించాలి? ఈ సంఘటనలో జగన్‌ను నిందితుడిగా పేర్కొనడం వెనుక ఉన్న కారణాలు ఏమిటి? ఈ ప్రశ్నలు నీతి, నిర్లక్ష్యం, మరియు బాధ్యతల సమస్యలను లేవనెత్తుతున్నాయి. న్యాయస్థానం ఈ కేసును ఎలా విచారిస్తుందనేది భవిష్యత్తులో రాజకీయ నాయకుల బాధ్యతను నిర్ణయించే కీలక అంశంగా మారవచ్చు. ఈ ప్రమాదంలో భిన్న కోణాలు ఉన్నాయి. కారు నడిపింది ప్రభుత్వ డ్రైవర్ కాబట్టి అతనిపై కేసు పెట్టాలి కానీ, జగన్‌పై కేసు ఎలా పెడతారనివైసీపీ ప్రశ్నిస్తోంది. అదే సమయంలో భద్రత విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, జగన్ టూర్‌కు ఆంక్షలు విధించడం కూడా ఇందుకు కారణమని పేర్కొంటున్నారు. అయితే ఆంక్షలు విధించినప్పుడు వాటిని



పాటించకుండా.. అతిక్రమించడమే కాకుండా ప్రమాదానికి కారణం కావడం నేరమే కదా అని అధికార కూటమి నేతలు పేర్కొంటున్నారు. ఇక రోప్ పార్టీ విషయానికి వస్తే.. జగన్ ఎక్కడ పడితే అక్కడ ఆగడం, పర్యటన షెడ్యూల్‌లో లేకపోవడం కూడా రోప్ పార్టీ పోలీసులకు ఇబ్బందిగా మారింది. ఇక వైసీపీ నేతలు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన ఘటనలను కూడా ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు దెందలూరులో నిర్వహించిన సభలో తొక్కిసలాట జరిగి 8 మంది మరణించారు. కానీ, పోలీసులు నాడు టీడీపీ నేతలపై కేసు పెట్టారు. చంద్రబాబుపై కాదు. ఇదే అంశం ప్రస్తావిస్తున్నారు. అయితే ఘటన స్థలంలో చంద్రబాబు ఉన్నా.. ప్రత్యక్షంగా ఆయన కారణం కాలేదు. కానీ, ఇక్కడ జగన్ కారులో ఉండడం, ఆంక్షలు పాటించకపోవడంతో పోలీసులు కేసు పెట్టారు. రాజకీయ నాయకులు తమ పర్యటనల సమయంలో భద్రతా ఏర్పాట్లను ఎంతవరకు పర్యవేక్షించాలి? కాన్వాయ్‌లోని డ్రైవర్లు, భద్రతా సిబ్బంది చర్యలకు నాయకుడు బాధ్యత వహించాలా? ఈ ఘటన రాజకీయ కార్యకలాపాల సమయంలో భద్రతా ప్రమాణాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. గతంలో ఇలాంటి ఘటనలు జరిగిన సందర్భాలను పరిశీలిస్తే, నాయకులపై నేరపరమైన ఆరోపణలు చేయడం అరుదైనప్పటికీ, ఈ కేసు ఒక కొత్త దృష్టాంతాన్ని సృష్టించవచ్చు. ఈ ఘటన రాజకీయంగా వైఎస్సార్‌సీపీ, జగన్‌మోహన్ రెడ్డి ఇమేజ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుంది? ప్రతిపక్ష పార్టీలు ఈ ఘటనను రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశం ఉందా? ప్రజల దృష్టిలో ఈ ఘటన నాయకుల బాధ్యతాయుతమైన ప్రవర్తనపై కొత్త చర్చను రేకెత్తిస్తుంది. సోషల్ మీడియా వేదికలలో ఈ ఘటనపై వస్తున్న స్పందనలు రాజకీయ నాయకులు తమ కార్యకలాపాల్లో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి. ఈ ఘటన రాజకీయ నాయకులు తమ కాన్వాయ్‌లు, భద్రతా ఏర్పాట్లపై మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. న్యాయపరమైన దృక్కోణంలో ఈ కేసు నాయకుల జవాబుదారీతనం గురించి కొత్త ఆలోచనలను రేకెత్తిస్తుంది. అదే సమయంలో, రాజకీయంగా ఈ ఘటన వైసీపీ ఇమేజ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

## ఇక ఉమా వంతేనా...

వైసీపీ తరపున పోటీచేసి తనపై గెలిచిన వసంత కృష్ణ ప్రసాద్‌కే 24లో తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వడంతో దేవినేని ఉమా పరిస్థితి దారుణంగా మారిపోయిందని చెప్పుకుంటారు. ఎన్నికలకు ముందు కాస్త అసమ్మతి గళం వినిపించిన ఉమా? ఆ తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో బహిరంగంగా ఎక్కడా నోరు తెరిచే సాహసం చేయడం లేదు. ఎలాగూ అధికారంలో ఉన్నాం కాబట్టి ఏదోఒక నామినేటెడ్ పదవి దక్కుతుందని భావించారట ఆయన. కానీ? జిల్లాలో పలువురికి పదవులు దక్కుతున్నా? ఉమా ఊసే రావడం లేదు. ఒక దశలో ఎమ్మెల్సీ వస్తుందని గట్టిగా ప్రచారం జరిగినా? చివరికి అది కూడా దక్కలేదు. మరోవైపు మైలవరం టీడీపీ శాసనసభ్యుడిగా వసంత కృష్ణ ప్రసాద్ ఉన్నప్పటికీ?. ఉమా జోక్యం మాత్రం తగ్గడంలేదన్నది ఎమ్మెల్యే వర్గం మాట. నియోజక వర్గంలో అనేక విషయాల్లో ఉమా జోక్యం చేసుకోవడం ఎమ్మెల్యే వర్గాన్ని ఇరిటేట్ చేస్తోందట. ఇద్దరు నేతల మధ్య ఏ మాత్రం సఖ్యత లేదన్నది ఇక్కడ బహిరంగంగా చెప్పుకునే మాటే. ఈ పరిస్థితుల్లో ఉమా కూడా నియోజకవర్గంలో యాక్టివ్ అయ్యే ప్రయత్నాలు చేస్తున్నారట. గతంలో తనతో పాటు పనిచేసి ప్రస్తుతం వసంత దగ్గరకు వెళ్లిన వాళ్లు కాకుండా? మిగతా వాళ్ళతో కలిసి మైలవరం రాజకీయాలు చెక్కబెట్టే ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. ఎమ్మెల్యే వసంత దగ్గరకు వెళ్లి కొన్ని కారణాలతో అసంతృప్తికి గురైన వారిని కూడా ఉమా దగ్గరకు తీసే ప్రయత్నాలు చేస్తున్నారనేది లోకల్ టాక్. ఇవాళ కాకపోతే రేపైనా తనకు పార్టీలో గుర్తింపు దక్కుతుందని, పదవి వస్తుందన్న ఆశతో ఉమా పని చేస్తున్నారన్నది ఆయన అనుచరుల మాట. ఇలాంటి సమయంలో మాజీ మంత్రి టిడిపిని వీడి వైసీపీలో చేరతారన్న ప్రచారం మొదలవడంతో ఆయన వర్గానికి దిమ్మ తిరిగిపోయినట్టు సమాచారం. అటు ఉమా కూడా ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్నారట. అసలీ ప్రచారం ఎక్కడి నుంచి మొదలైందని ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నిర్ణయాలపై పెద్ద ఎత్తున విమర్శలు చేసి ఆందోళనలు నిర్వహించిన ఉమా? ఇప్పుడు ఆ పార్టీలోకి వెళ్తారన్న సోషల్ మీడియా ప్రచారం రాజకీయ వర్గాల్లో కూడా తీవ్ర చర్చనీయాంశం అయింది. పరిస్థితి చేయి దాటిపోతోందని గ్రహించిన ఉమా వెంటనే స్పందించి వైసీపీ దిగజారుడు రాజకీయాలతో ఇలాంటి ఫేక్ ప్రచారాలు చేస్తోందంటూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తన పార్టీ మార్పు ప్రచారం వెనక వైసీపీ ఉన్నట్టు ఎక్స్ మెసేజ్‌లో పెట్టినా? దీని వెనక సొంత పార్టీ వాళ్ళ ప్రమేయం కూడా ఉందని అనుమానిస్తున్నారట ఎక్స్ మినిస్టర్. ఆయన అనుమానం ప్రధానంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వర్గం మీద ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో అసత్య ప్రచారంపై విచారణ జరపాలని పోలీసులకు ఫిర్యాదు చేసే వరకు వెళ్లారు దేవినేని. అటు ఎమ్మెల్యే వసంత వర్గం మాత్రం? తమకు ఆ అవసరం లేదని, అటెన్షన్ కోసమే ఉమా అలా ఆరోపిస్తున్నారేమోనని కామెంట్ చేస్తోందట. ఈ వ్యవహారం ఎంతదాకా వెళ్తుందోనని గమనిస్తున్నాయి రాజకీయవర్గాలు.

# లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీలు

ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులయ్యేలా చూడాలన్నారు. ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ సలహాదారు, ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ-2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారని భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు. స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు లార్జ్ కేటగిరీలుగా పెట్టుబడులను విభజించారు. రూ.500 కోట్లు కన్నా ఎక్కువ పెట్టుబడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు. రాష్ట్రంలో రెండు స్పేస్ సిటీలు నిర్మించాలని కొత్త పాలసీలో నిర్దేశించారు. 500 ఎకరాల్లో ఏర్పాటు కానున్న లేపాక్షి స్పేస్ సిటీలో డిజైన్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధానత్య ఇస్తారు. ఆర్ అండ్ డీ, స్పేస్ స్టార్ట్ అప్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్పేస్ అప్లికేషన్లు-సేవలకు సంబంధించి సంస్థలు ఏర్పాటు కానున్నాయి. తిరుపతి స్పేస్ సిటీని మాన్యుఫ్యాక్చరింగ్, లాంచ్ లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటుకు కేటాయించారు. ఇక్కడ లాంచ్ వెహికల్ అసెంబ్లీ, శాటిలైట్-పేలోడ్ అసెంబ్లీ, మెకానికల్ సిస్టమ్-కాంపొనెంట్ మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్-ఏవియానిక్స్ అసెంబ్లీ సంస్థలకే ఈ సిటీలో అవకాశం కల్పిస్తారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి స్పేస్ సిటీ, శ్రీహరికోట - చెన్నైకు సమీపంలో తిరుపతి స్పేస్ సిటీ ఉండటం కలిసొచ్చే అంశం. తిరుపతి స్పేస్ సిటీ నుంచి శ్రీహరికోటకు రోడ్ కనెక్టవిటీపైనా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ప్రస్తుతం భారతదేశం కేవలం 2 శాతం వాటా కలిగి ఉంది. ఈ రంగంలో 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా స్పేస్ పాలసీ-2023 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తోంది. ఇండియా స్పేస్ విజన్-2047 కింద శాటిలైట్ల తయారీ, రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ల లాంచింగ్, చంద్రయాన్- 4, వీనస్ ఆర్బిటరీ మిషన్, మార్స్ ల్యాండర్ మిషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లయిట్-స్పేస్ స్టేషన్, నెక్ట్స్ జెనరేషన్ లాంచ్ వెహికల్ (%చీ+ూ౦%), శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2040 కల్లా చంద్రుడిపై మనిషి అడుగుపెట్టాలనేది ఆశయం. కేంద్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0'ను రూపొందిస్తోంది.

# ఇరాన్ కర్మ ఫలితం అనుభవిస్తోందా....

16 ఏళ్ల అత్యాచార బాధితురాలి శాపమే ఇరాన్ ని పట్టిపీడిస్తోందా? సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఎంతవరకూ కరెక్ట్? శాపాలు తగులుతాయా అసలు? భగవద్గీతలో శ్రీ కృష్ణుడు చెప్పిన కర్మ ఫలం అంటే ఇదేనా?16 ఏళ్ల అతేఫా సహాలేహ్ కి ఇరాన్ కోర్టు ఉరిశిక్ష విధించింది,అందరూ చూస్తుండగా బాలికను బహిరంగంగా ఉరితీశారు. ఆమె తప్పు చేయలేదు..పైగా బాధితురాలు.అత్యంత పాశవికంగా అత్యాచారానికి గురైందిజఆమెకు న్యాయం చేయాల్సిందిపోయి

**సంపాదకీయం**

ఉరితీశారుఈ ఘటనతో ఇరాన్ దేశం మొత్తం అట్టుడికింది..ఇంత దారుణమా అని ప్రపంచ దేశాలన్ని బాలికకు మద్దతుగా గొంతెత్తాయి...రెండు దశాబ్దాల క్రితం ఇరాన్ న్యాయస్థానం అమలు చేసిన ఉరిశిక్ష సంచలనం రేపిందిమళ్లీ ఇప్పుడు ఆ విషయాన్ని మరోసారి గుర్తుచేసుకుంటున్నారు నెటిజన్లు...నిండు సభలో ద్రౌపదిని అవమానించినందుకు ప్రతిగా కురుక్షేత్ర సంగ్రామం జరిగింది. మహిళను అవమానించిన వారుమాత్రమే కాదు చూస్తూ ఊరుకున్నవారు కూడా అంతమైపోయారుమాయావిగా వచ్చి సీతాదేవిని ఎత్తుకెళ్లిన రావణుడికి, లంకేయులకు ఎలాంటి గతి పట్టిందో రామాయణంలో ఉందిఇప్పుడు ఆ బాలికకు జరిగిన అన్యాయమే..ఇరాన్ ను శాపమై పట్టిపీడిస్తోందనే ప్రచారం జరుగుతోంది. ఆ బాలికకు చేసిన అన్యాయానికి ఇన్నేళ్ల తర్వాత తగిన మూల్యం చెల్లించుకుంటోంది. ఇజ్రాయెల్ దాడులతో వందలమంది ఇరానియన్ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారంటే ఆ 16 ఏళ్ల బాలిక శాపమేనా అని సోషల్ మీడియాలో డిస్కషన్ జరుగుతోంది. 2004లో జరిగిన ఈ సంఘటన తర్వాత నుంచి ఇరాన్ ప్రజలకు కష్టాలు మొదలయ్యాయంటున్నారు. ప్రస్తుత పరిస్థితి కూడా ఈ కోవకే చెందుతుందని ఆనాడు జరిగిన సంఘటనను మరోసారి గుర్తుచేసుకుంటున్నారు. ఇరాన్ లో నేకా నగరానికి చెందిన అతేఫా సహాలేహ్ కి పవిత్రతకు వ్యతిరేకంగా నేరం చేసిందంటూ మరణశిక్ష విధించారు. వాస్తవానికి ఇతర దేశాల్లో అత్యాచారానికి గురైతే బాధితురాలిగా పరిగణిస్తారు. కానీ ముస్లిం దేశం అయిన ఇరాన్ లో కన్యత్వాన్ని కోల్పోయినందుకు ఆమె దోషిగా నిలబడాల్సి వచ్చింది. కనీసం ఆమె ఆవేదన ఏంటో చెప్పుకునే అవకాశం కల్పించకుండానే నేరస్థురాలిగా తీర్మానించారు. అప్పటికీ ఆమె హిజాబ్ తొలగించి తన బాధను చెప్పుకునే ప్రయత్నం చేసింది కానీ దాన్ని కూడా తప్పుగా పరిగణించింది న్యాయస్థానం. ఉరిశిక్ష విధించడమే కాదు బహిరంగంగా అమలుపర్చారు.అతేఫా సహాలేహ్ చిన్నప్పుడే తల్లిదండ్రులను ఓ ప్రమాదంలో కోల్పోయింది. సోదరుడు నదిలో పడి చనిపోయాడు. అమ్మమ్మ తాతయ్య దగ్గర పెరిగింది అతేఫా. కుటుంబ సభ్యులంతా కూలికోసం ఇంటికి దూరంగా వెళ్లాల్సి వచ్చేది. ఇంట్లో ఒంటరిగా ఉండేది 15 ఏళ్ల అతేఫా. ఇది గమనించాడు పక్కింట్లో ఉన్న 51ఏళ్ల అలీ. ఒంటరిగా ఉన్న ఆమెను అత్యాచారం చేయడమే కాదు ఈ విషయం ఎవరితో అయినా చెబితే చంపేస్తానని బెదిరించి వందలసార్లు శారీరికంగా హింసించాడు. ఆ బాధను భరించలేకపోయిన అతేఫా పోలీసులను ఆశ్రయించింది. ఇదే ఆమెకు శాపమైంది. కన్యత్వాన్ని పోగొట్టుకున్న మహిళ..షరియా చట్టం ప్రకారం బాధితురాలు కాదు నేరస్తురాలు. ఈ నేరం కిందే ఆమెను జైల్లో పెట్టారు. అక్కడ కూడా లైంగిక వేధింపులకు గురైంది అతేఫా సహాలేహ్. ఈ విషయం



న్యాయస్థానం వరకూ చేరింది కానీ ఆమెకు న్యాయం జరగలేదు సరికదా కన్యత్వాన్ని కోల్పోయిన నేరం కింద ఉరితీశారు. అతేఫా సహాలేహ్ ని ఉరితీసేనాటికి ఆమె వయసు 22 ఏళ్లని , వ్యభిచార నేరానికి పాల్పడిందని కోర్టు చెప్పింది. కానీ ఆమె వయసు 16 సంవత్సరాలు అని కొందరి వాదన. ఇరానియన్ చట్టాల ప్రకారం 18 సంవత్సరాల కన్నా తక్కువ వయసు ఉన్నవారిని ఉరితీయకూడదు. అతేఫా సహాలేహ్ విషాద గాధను ఓ వ్యక్తి ఎక్స్ లో పోస్ట్ చేశాడు. అతేఫాను ఉరితీసినప్పటి నుంచీ ఇరాన్ ప్రజలకు శాంతి లేదని పోస్ట్ లో పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇరాన్ లో పరిస్థితికి కూడా ఆ బాలిక శాపమే కారణం అనే చర్చ జరుగుతోంది. అతేఫా కథ విన్నవారంతా ఇదేం న్యాయం? ఇదెక్కడి చట్టం? ఇంత అన్యాయమా? ఆమె శాపం తగిలింది అనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదంటున్నారు. శాపాలు, పాపాలు తగలడంలో వాస్తవం ఎంత అంటే ప్రూవ్ చేసే సాక్ష్యాలు లేకపోవచ్చేమో..కానీ చేసిన కర్మకు తగిన ఫలితం అనుభవించక తప్పదని భగవద్గీతలో శ్రీ కృష్ణుడు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు. మరోవైపు శాంతి పరిస్థితులు ఏర్పడినందుకు ఇరాన్ మాత్రం అణ్వాయుధాల ప్రస్తావనే చేయొద్దని అమెరికా హెచ్చరించింది. ఇదే విషయాన్ని ట్రంప్ ప్రకటించారు. అయితే ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయలేదనే డోనాల్డ్ ట్రంప్ వాదనను ఇరాన్ అణుశక్తి సంస్థ తోసిపుచ్చింది. ఇరాన్ అణు కార్యక్రమం ఎటువంటి అడ్డంకులు లేకుండా తిరిగి ప్రారంభమవుతుందని, యురేనియం సుసంపన్నతను తిరిగి ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఈ యుద్ధ వాతావరణంతో ఇరు దేశాలు భారీగానే నష్టపోయాయి. 24 మంది ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోగా వెయ్యిమందికిపైగా గాయాలు పాలయ్యారు. ఆస్తినష్టం సరేసరి. 974 మంది ఇరానియన్లు మృతి చెందగా.. మూడు వేలకుపైగా ప్రజలు గాయపడ్డార. భారీగా ఆస్తులు ధ్వంసం అయ్యాయి. వీటికి తోడు వేల మంది విదేశీయులు అక్కడి నుంచి తరలిపోయారు. ఇ్రాయెల్- ఇరాన్ మధ్య పరిస్థితులు చక్కబడటంతో చాలా దేశాలు తమ గగన తలాలను తెరుస్తున్నాయి. గల్ఫ్ దేశాలన్నీ మంగళవారం ఉదయానికి సాధారణ విమాన సేవలు పునరుద్ధరించాయి. ఇరాన్‌తో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత, ఇజ్రాయెల్ రక్షణ దళం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ ప్రదేశాలు, పాఠశాలలు కార్యాలయాలపై విధించిన ఆంక్షలు ఎత్తివేసింది. ఇరాన్ కూడా తమ గగనతలాన్ని తిరిగి తెరిచింది. ఫ్లైట్-ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌రాడార్ 24 ప్రకారం విమానాలను అనుమతిస్తున్నారు.

# పార్లమెంట్ కన్నా రాజ్యాంగమే అత్యున్నతమైంది

## నాకు ఆర్కిటెక్ట్ కావాలని ఉండేది
## మా నాన్న కోరికను నెరవేర్చేందుకే
## న్యాయవాది అయ్యాను
## నాన్న మాట విన్నందుకు సంతోషంగా ఉన్నాను
## సీజేఐ జస్టిస్ గవాయ్

మహారాష్ట్ర: దేశంలో పార్లమెంటే సుప్రీం అని చాలామంది భావిస్తుంటారని, కానీ తన దృష్టిలో మాత్రం రాజ్యాంగమే అత్యునతమైనదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. రాజ్యాంగం పరిధిలోనే భారత ప్రజాస్వామిక వ్యవస్థకు చెందిన శాసన, న్యాయ, కార్యనిర్వాహక శాఖలు పనిచేస్తాయన్నారు. రాజ్యాంగంలో సవరణలు చేసే అధికారం పార్లమెంటుకు ఉన్నప్పటికీ, దాని మౌలిక స్వరూపాన్ని పార్లమెంటు మార్చలేదని చెప్పారు. గతంలో ఈమేరకు సుప్రీంకోర్టు ఒక తీర్పు ఇచ్చిన విషయాన్ని సీజేఐ గుర్తు చేశారు. గత నెలలోనే భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన సీజేఐ గవాయ్‌ను మహారాష్ట్రలోని అమ్రావతి బార్ అసోసియేషన్ సత్కరించింది.ఈ కార్యక్రమంలో సీజేఐ బీఆర్ గవాయ్ ప్రసంగిస్తూ న్యాయమూర్తుల పనితీరు, తన లా కెరీర్‌తో ముడిపడిన పలు కీలక విషయాలను వివరించారు. అధికారంతో పాటు బాధ్యతలు




కూడా ఉంటాయనే విషయాన్ని జడ్జీలు గుర్తుంచుకోవాలని సీజేఐ అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులను వెలువరించినంత మాత్రాన ఒక జడ్జీ స్వతంత్రుడు కాలేదని ఆయన చెప్పారు. ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువలు, సూత్రాలను కాపాడాల్సిన బాధ్యత న్యాయమూర్తులపైనే ఉంటుందన్నారు. ప్రజలు ఏమనుకుంటారు అనే దాని ఆధారంగా జడ్జీలు తీర్పులను ఇవ్వకూడదన్నారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల భావనకు అనుగుణంగా స్వతంత్రంగా తీర్పులను వెలువరించాలని జడ్జీలకు సీజేఐ బీఆర్ గవాయ్ సూచించారు. తాను ఇప్పటివరకు ఇచ్చిన తీర్పులన్నీ ఇదే కోణంలో ఉంటాయన్నారు. ప్రజలపై బుల్డోజర్ చర్యలకు వ్యతిరేకంగా తాను తీర్పు ఇచ్చానని, నిలువ నీడ పొందే ప్రజా హక్కునే పరమావధిగా పరిగణించానని సీజేఐ తెలిపారు.బాల్యంలో తాను ఆర్కిటెక్ట్ కావాలని అనుకునేవాడినని, కానీ న్యాయవాది కావాలని తన తండ్రి దాదాసాహెబ్ గవాయ్ కోరుకునే వారని గుర్తు చేసుకున్నారు. తన తండ్రి దాదాసాహెబ్ గవాయ్ కూడా న్యాయవాది కావాలని భావించారని, అయితే అప్పట్లో స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన అరెస్టయ్యారని భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ చెప్పారు. లాయర్ కావాలనే తన తండ్రి కోరికను నెరవేర్చినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తన తల్లి కూడా ఉండటం సంతోషాన్ని కలిగిస్తోందని, అయితే తాతగారిని చాలా మిస్ అవుతున్నానని ఆయన తెలిపారు. తన పరిచయస్తులు, స్నేహితులు, ఉపాధ్యాయులను ఈ హాలులో చూస్తుంటే ఆనందంతో ఉప్పొంగుతున్నానని సీజేఐ పేర్కొన్నారు.“2001లో నాకు న్యాయమూర్తి అయ్యే అవకాశం వచ్చింది. ఆ సమయంలో మా నాన్న నాతో ముఖ్యమైన విషయాన్ని చెప్పారు. సుప్రీంకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తే చాలా డబ్బు సంపాదించొచ్చు. కానీ న్యాయమూర్తి అయితే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక లక్ష్యాన్ని సాకారం చేయొచ్చని మా నాన్న అన్నారు. నాన్న మాటల ప్రకారం నడుచుకోవడం వల్ల నేను సంతోషంగా ఉన్నాను” అని భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.“నేను లా చేసిన సమయంలో న్యాయ విద్య నేటిలా ఉండేది కాదు. కెరీర్‌పై క్లారిటీ లేని చాలామంది అప్పట్లో లా కోర్సులో చేరేవారు. ఆ రోజుల్లో నాతో పాటు లా చేసిన స్నేహితులు ఎప్పుడో ఒకసారి క్లాసులకు హాజరయ్యేవారు. వాళ్లంతా నాకు గుర్తున్నారు. కెరీర్‌లో నాకు గైడెన్స్ ఇచ్చిన వారిని, సన్నిహితులను మర్చిపోలేను. వాళ్లందరి సహకారం వల్లే నా లా కెరీర్ 40 సంవత్సరాలను పూర్తి చేసుకుంది. 18 సంవత్సరాలు న్యాయవాదిగా, 22 సంవత్సరాలు న్యాయమూర్తిగా సేవలు అందించాను” అని సీజేఐ బీఆర్ గవాయ్ తెలిపారు.అమ్రావతిలోని పోటే కళాశాలలో ఉన్న గ్రాండ్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి జస్టిస్ నితిన్ సాంబ్రే అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దేశ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ, బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌కు చెందిన జస్టిస్ ప్రవీణ్ పాటిల్, జస్టిస్ అనిల్ కిలోర్ తదితరులు పాల్గొన్నారు. అమ్రావతి జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అడ్వకేట్ సునీల్ దేశ్‌ముఖ్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సీజేఐ బీఆర్ గవాయ్ తల్లి కమల్ గవాయ్‌ను సత్కరించారు. సీజేఐ బీఆర్ గవాయ్‌తో పాటు ఆయన సతీమణి డాక్టర్ తేజస్వినిని కూడా సత్కరించారు.

### రాజధాని అమరావతిలో
### ఫోర్ స్టార్ లగ్జరీ హెూటల్

అమరావతి: రాజధాని అమరావతిలో ఫోర్ స్టార్ లగ్జరీ హెూటల్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతిచ్చింది. రూ.145 కోట్ల పెట్టుబడితో గ్రీన్ పార్క్ హెూటల్ అండ్ రెస్టరంట్ లిమిటెడ్ సంస్థ హెూటల్ నిర్మాణం చేపట్టనుంది. ఈ హెూటల్ ద్వారా 250 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. మరోవైపు తిరుపతిలో ఫైవ్‌స్టార్ హెూటల్ నిర్మాణానికి పావని హెూటల్‌కు ప్రభుత్వం అనుమతిచ్చింది. రూ.80.46 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు వద్ద ఫైవ్‌స్టార్ లగ్జరీ రిసార్ట్ నిర్మాణానికి ప్రభుత్వం అంగీకరించింది. దీనికోసం 15.25 ఎకరాల భూమి, ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.255 కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు వల్ల 350 మందికి ఉపాధికల్పన జరగనుందని సంబంధిత అధికారులు వివరించారు.మైగ్లాన్ లీజర్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థకు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు హెూటళ్లకు టూరిజం పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హెూటళ్లన్నింటికీ ఏపీ టూరిజం పాలసీ 2024-29 ప్రకారం ప్రోత్సాహకాలు ప్రకటించనున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు.

### తిరుమలపై గేమింగ్ యాప్

తిరుపతి: తిరుమల యాత్రపై గేమింగ్ యాప్ సృష్టించి భక్తులను మోసం చేస్తున్నారంటూ రోబ్లాక్స్ కంపెనీపై జనసేన నేత కిరణ్ రాయల్ తిరుమల తిరుపతి దేవస్థాన ఛైర్మన్ బీఆర్ నాయుడుకు ఫిర్యాదు చేశారు.తిరుమల యాత్రపై గేమ్: భక్తుల సెంటిమెంట్‌ను అవకాశంగా తీసుకొని సామాజిక మాధ్యమాల్లో రోబ్లాక్స్ కంపెనీ మోసాలకు పాల్పడుతోందన్నారు. తిరుపతి నుంచి తిరుమల ప్రయాణం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి శ్రీవారి ఆలయం, దైవదర్శనం చేసుకొనే దృశ్యాలతో యాప్ రూపొందించారని ఆరోపించారు. తిరుమల యాత్రపై గేమ్ డిజైన్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీటీడీ ఛైర్మన్‌ను కిరణ్ రాయల్ కోరారు.దీనిపై స్పందించిన ఛైర్మన్ బీఆర్ నాయుడు వెంటనే చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారులను అదేశించారు. దైవ భక్తిని అదును చేసుకొని డాలర్స్ రూపంలో ఆన్‌లైన్‌లో వసూలు చేసినట్లు తమకు ఫిర్యాదులు అందాయని బీఆర్ నాయుడు తెలిపారు. స్వలాభం కోసం తిరుమల దృశ్యాలతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి కలెక్టర్

### డ్రగ్స్ బారిన పడితే యువత భవిష్యత్తు
### నాశనం అవుతుంది.
### నేటి మంచి యువత రేపటి దేశ సంపద.

బాపట్ల పెన్ సత్తా జూన్ 26:




బాపట్లలో నిషా ముక్త్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ. ఓల్డ్ బస్టాండ్ కూడలి నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ లో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంతో మానసిక, శారీరకంగా ఆరోగ్యం దెబ్బతింటుంది, మత్తు పదార్థాలు వాడకంతో జీవితం చిన్నభిన్నం అవుతుందన్నారు. మత్తు పదార్థాలను రవాణా చేసిన, అమ్మిన, సేవించినా నేరం అని, డ్రగ్స్ మహమ్మారి పై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ ‘1972’ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.

### ప్రైవేటు బస్సు బోల్తా 30 మందికి గాయాలు

నాగర్ కర్నూల్అమ్రాబాద్ మండలం దోమలపెంట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రవేట్ ఆర్టీసీ బస్సు బోల్తా పడ్డది.... అందులో ప్రైస్ ని ఇస్తున్న ముగ్గు 30 మందికి గాయాల పాలయ్యారు... గాయపడ్డ అందరిని కర్నూలు జిల్లా సున్నిపెంట ప్రభుత్వాసుపత్రికి తరలించారు... జనగామ నుంచి శ్రీశైలం వెళ్తున్న ప్రైవేట్ టూరిస్ట్ బస్సు టూ08జం2329 నంబర్ గల టూరిస్ట్ బస్సు అదుపుతప్పి బ్రేకులు ఫెయిల్ అయి కొండను ఢీ కొట్టడంతో బోల్తా పడి ప్రమాదం జరిగింది...

# ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకు దూరం కావాలి

## విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి.

విజయనగరం పెన్ సత్తా జూన్ 26:

జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఘనంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. యువతను మాదక ద్రవ్యాలకు దూరం చేయడమే లక్ష్యంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన జిల్లా పోలీసు శాఖ. డ్రగ్స్ దుర్వినియోగం, రవాణ వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా విజయనగరం పట్టణంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో లీప్యార డైజ్ ఫంక్షను హాలు వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, కలెక్టరు డా. బి.ఆర్.అంబేద్కర్ ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. అనంతరం, యువత, విద్యార్థులతో పట్టణం లోని లీ ప్యారడైజ్ నుండి కోట జంక్షను వరకు భారీ ర్యాలీ నిర్వహించి, యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకుదూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, మాట్లాడుతూ మాదక ద్రవ్యాలనునియంత్రించాలనే లక్ష్యంతో గంజాయి పంటను పండించే వారి పై కూడా చట్ట పరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. గతంలో ఏజన్సీ ప్రాంతాల్లో 15,000 ఎకరాల్లో గంజాయి పంటను సాగు చేస్తున్నట్లుగా డ్రోన్స్ సహాయంతో గుర్తించి, పంటను నాశనం చేసామన్నారు. పోలీసు శాఖ చేపడుతున్న నియంత్రణ చర్యలు ఫలితంగా నేడు 93 ఎకరాలకే గిరి శిఖర గ్రామాల్లో గంజాయిసాగును పరిమితం చేయగలిగామన్నారు. రాబోయే రోజుల్లో గంజాయి సాగును పూర్తిగా నియంత్రి సామన్నారు. గంజాయి వ్యాపారాలు సాగిస్తున్న వ్యక్తుల పై కఠిన చర్యలు చేపడుతున్నామని, వారు సంపాదించిన అక్రమ ఆస్తులను కూడా సీజ్ చేసి, ప్రభుత్వ పరం చేస్తున్నామన్నారు. విశాఖ రేంజ్ పరిధిలో గంజాయి వ్యాపారాలతో అక్రమ ఆస్తులను కూడబెట్టిన 8 మంది నిందితులకు చెందిన 9.20 కోట్ల ఆస్తులను ఇప్పటి వరకు సీజ్ చేసామన్నారు. మాదక ద్రవ్యాల అలవాటుకు యువత దూరంగా ఉండాలని, బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. అనంతరంజిల్లా కలెక్టరు డా. బి.ఆర్.అంబేద్కర్, మాట్లాడుతూ యుక్త వయస్సులో ఉన్న వ్యక్తులు గంజాయికి అలవాటు పడే అవకాశం ఉన్నందున యువతను ఒకచోట సమావేశపర్చి, వారిలో చైతన్యం నింపేందుకు పోలీసుశాఖ ఈబృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మాదక ద్రవ్యాలకు యువత అలవాటు పడకుండా ఉండాలన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలకు అలవాటు పడేందుకు ఆసక్తి చూపే వారిని నియంత్రించాలని, మాదక ద్రవ్యాల అనర్థాలపట్ల కలిగినఅవగాహనను ఇతరులకు తెలియజేసి, తద్వారా మరి కొంతమందిని చైతన్య పర్చాలని కోరారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణ అన్నది సమాజానికి పెద్ద ఛాలెంజ్మారిందన్నారు. జిల్లా పోలీసుశాఖ సంకల్పం కార్యక్రమాలతోను, ప్రచార రథంతోను విద్యార్థులను, ప్రజలనుచైతన్య పరుస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాల ప్రభావం ఏవిధంగా ఉంటుంది, కెరియర్, మానవ జీవితాలను ఏవిధంగానాశనం అవుతాయన్న విషయాలపట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఒకసారి డ్రగ్స్ ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో విద్యార్థులు ఉంటారని, కాని డ్రగ్స్ వినియోగించడం ప్రారంభిస్తే త్వరితగతిన బానిసలుగా మారుతారన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు. డ్రగ్స్ బానిసలుగా మారిన యువతకు వారి చెడు అలవాట్లకు సరిపడే డబ్బులు లేక చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడి దురదృష్టవసాత్తు నేరస్థులుగా మారుతున్నారన్నారు. జిల్లాలోఇప్పటికే 200 కేసులు నమోదు చేసి, 360 మందిని అరెస్టు చేసి, పెద్ద సంఖ్యలో గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. అదే విధంగా వారి పై హిస్టరీ షీట్లు తెరిచి, వారి కదలికల పై నిఘా పెట్టామన్నారు. గంజాయిని ఎవరైనా వినియోగించినా, విక్రయించినా, అక్రమ రవాణకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ సంకల్పం కార్యక్రమాన్ని చేపట్టి, యువతను మత్తు, మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా చర్యలు చేపట్టడం అభినందనీయం అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ కనబర్చాలని, మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, డి.సి.ఎం.ఎస్. ఛైర్మన్ గొంప కృష్ణ, వెంకట పద్మ ఆసుపత్రి వైద్యులు డా.వెంకటేశ్వరరావు, రాజాం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న హైందవి, మోటివేషనల్స్పీకరు శ్రీనివాస్ సోను ప్రసంగించి, విద్యార్థులు, యువతకు మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వివరించి, కుటుంబాలను నాశనంచేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకర్ల అప్పలరాజు అలియాస్ గాంధీ మాస్టర్, పల్సర్ బైకు రమణ యువతను మాదక ద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా ఆలపించిన గీతాలు యువతను ఎంతగానో చైతన్యపర్చాయి. అదే విధంగా విద్యార్థులు కోట జంక్షను వద్ద నిర్వహించిన ఫ్లాష్ మాబ్ కూడా ప్రజలను, యువతను ఆకట్టుకున్నాయి. లీప్యారడైజ్ లో ఏర్పాటు చేసిన సెల్ఫీ ఫ్లెక్సీలో యువత గంజాయి దూరంగా ఉంటామని తెలుపుతూ ఫోటోలు, సంతకాలు చేసేందుకుఆసక్తి కనబర్చారు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత యువతతో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, సమాచారాన్ని పోలీసుశాఖకు అందిస్తామని ప్రతిజ్ఞ చేసారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్స్ నురేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి ఆవిష్కరించారు. ఈ ర్యాలీలో విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా కలెక్టరు డా. బి.ఆర్. అంబేద్కర్, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, స్థానిక ఎమ్మెల్యే అధితి గజపతిరాజు, పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, అదనపు ఎస్పీ(అడ్మిన్) పి.సౌమ్యలత, డిఎస్పీలు ఎం.శ్రీనివాస రావు, ఆర్. గోవిందరావు, వీరకుమార్, రవీంద్రా రెడ్డి, ఇతర పోలీసుఅధికారులు, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రామకోటి పుస్తకాల పూజా కార్యక్రమం

అనకాపల్లి పెన్ సత్తా జూన్ 26:

గౌరీ పంచాయతన దేవస్థానం నందు వెలసిన రామకోట స్తూపం వద్ద ఆషాడ శుద్ధ పాడ్యమి గురువారం సందర్భముగా రామకోటి లిఖిత పుస్తకాల పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. రామకోటి పుస్తకాలు దాత కొణతాల శివకుమార్ (రాజా) సహకారంతో 350 పుస్తకాలను ప్రచురించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా వర్తక సంఘం కార్యదర్శి కొలతల లక్ష్మీనారాయణ (పెదబాబు) ప్రత్యేక పూజలు చేసి రామకోటి పుస్తకాలను స్థూపంలో వేశారు. శ్రీరామనవమి రోజున భక్తులకు అందజేస్తారు. భక్తులు శ్రీరామ కోటి నామాలతో పుస్తకాలు వ్రాసి పుస్తకాలను దేవాలయానికి ఈ పుస్తకాలను స్థూపం వద్ద ఆలయ అర్చకులు అంపోలు గోపాల్ కృష్ణ శర్మ పరివేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ రామకోటి స్థూపం కి సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.





## ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజుకు ఘనంగా సత్కారం

చోడవరం పెన్ సత్తా జూన్26: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజును పలువురు టిడిపి నాయకులు ఘనంగా సత్కరించి జ్ఞాపకను అందజేశారు. వడ్డాది నుండి చోడవరం టిడిపి కార్యాలయానికి భారీగా కూటమి నాయకులతో తరలి వెళ్లి ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజును టిడిపి సీనియర్ నాయకులు దొండా గిరి, సింగంపల్లి రమేష్, సయ్యపురెడ్డి శ్రీనివాస్ గజమాలతో సత్కరించి జ్ఞాపికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు ఉన్న ఫోటోను బహుకరించారు. ఈ సందర్భంగా దొండా గిరి మాట్లాడుతూ.....



ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, దొండా సన్యాసిరావు, గోకివాడ కోటేశ్వరరావు, డొంకిన అప్పలనాయుడు, రొంగలి రమణ, వీర్ల సురేష్, జీవి రమణ, గరికపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి వద్దు జీవితమే ముద్దు: సుందరపు




యలమంచిలి పెన్ సత్తా జూన్ 26

:డిగ్రీ కళాశాలలో విలువైన జీవితమే ముద్దు, డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంలో పాల్గొన్న యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపింది అన్నారు.గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చాం. వైసీపీ హయాంలో మారుమూల ప్రాంతాల్లోని బడ్డీ కొట్లలో సైతం గంజాయి, డ్రగ్స్ దొరికేవి, పొరపాటున మళ్లీ వైసీపీ అధికారం లోకి వచ్చి ఉంటే గంజాయి పండించే వారికి ఇన్పుట్ సబ్సిడీ, రైతు భరోసా ఇచ్చేవారన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ డిఎస్పి స్వరూప్ ఎస్సైలు, సీఐలు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది విద్యార్థులు, కూటమి నాయకులు, తదిరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోరుకొండ రాఘవ జన్మదిన వేడుకలు




అనకాపల్లి పెన్ సత్తా జూన్ 26:

పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు వేగి త్రినాధ్ ఆధ్వర్యంలో 84 వ వార్డ్ ఇంచార్జ్ కోరుకొండ రాఘవ పుట్టినరోజు వేడుకలలో భాగంగా గురువారం పాత కోర్టు వీధి సత్య సాయిబాబా మందిరం లో పేదలకు భోజనం ఏర్పాటు చేసి, స్వీట్స్, తువ్వాళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, అనకాపల్లి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, 80 వ వార్డ్ ఇంచార్జ్ కేఎం నాయుడు, రాష్ట్ర గవర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొడ్డేడ శివ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉగ్గిన అప్పారావు, కారుకుండి కన్నబాబు, ఆకుల సంతోష్, కోన ఉమా, పెలూరి కళ్యాణ్, చింత రాంజీ, కాంద్రేకుల శ్యాం, రెడ్డి చిన్న, వివి సంతోష్, కాంద్రేకుల తులసి రామ్, తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం విద్యుత్ శాఖ ఏడికి ఈఈ గా పదోన్నతి

చోడవరం పెన్ సత్తా జూన్26:



స్థానిక విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా పనిచేస్తున్న యు.కుమార్ గౌరీ ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నతి పొందారు. ఈయన చోడవరం ఏడిగా జూలై 2022 లో వచ్చి విద్యుత్ వినియోగదారులకు పలు మెరుగైన సేవలు అందించారు. ఏ సమస్య తన దృష్టికి వచ్చినా పరిష్కారానికి కృషి చేసే వారు. ఈయన్ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నతి కల్పించి అనకాపల్లి ఎలక్ట్రికల్ కన్స్ట్రక్షన్ కు బదిలీ చేశారు. ఈయనకు ప్రమోషన్ రావడంతో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, పలువురు వినియోగదారులు, అభిమానులు ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

## నషా ముక్త్ భారత్ అభియాన్ భారీ అవగాహన ర్యాలీ

**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 26 :**

జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం అనకాపల్లి పట్టణం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా ఎక్సయిజ్ సహాయ కమీషనర్ సూర్జిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా పోలీస్, ఎక్సయిజ్ శాఖలు ఏర్పాటు చేసిన డ్రగ్స్, గంజాయి, ఫోటో గ్యాలరీలను జిల్లా ఎస్పీ తో పాటు కలెక్టర్ తిలకించారు. ఈ కార్యక్రమం లో మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక జానపద గేయాన్ని జి వి ఎం సీ టౌన్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఆలపించారు, డైట్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నాటక ప్రదర్శనలో ఆకర్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారిని మొక్కగా ఉన్నప్పుడే తుంచేసే ఉద్దేశంతో విద్యార్థిని విద్యార్థులకు యువకులకు అవగాహన కల్పించి డ్రగ్స్ బారిన పడకుండా చూడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ బారిన పడి చాలా కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, వేల మంది జీవితాలు నాశనం అవుతున్నాయిని, ఆర్థికంగా వెనకబడడం జరుగుతున్నదని అన్నారు. కొంతమంది విద్యార్థిని, విద్యార్థులు తెలిసి, తెలియని వయసులో డ్రగ్స్ భారీన పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మాదక ద్రవ్యాలను ఉపయోగించడం వలన సమాజానికి, మనకు మన భవిష్యత్తు తరాల వారికి, విద్యార్థులకు ఎంత ప్రమాదకరము తెలియజేసేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మాదక ద్రవ్యాలు మనకు కనపడకుండా మన చుట్టూ చేరి, మన కుటుంబాన్ని మన భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. ఇందు కోసం మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట ముఖ్యమంత్రి, పోలీసు వ్యవస్థ, ప్రభుత్వ యంత్రాంగం అందరూ కలిసి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను విద్యార్థిని, విద్యార్థులకు యువతకు ప్రజలకు అందరికీ అవగాహన కల్పించి డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగం అరికట్టేందుకు 5 స్టాటిక్ చెక్‌పోస్టులు, 38 డైనమిక్ చెక్‌పాయింట్లు ఏర్పాటు చేసి, ప్రత్యేక బృందాలతో నిఘా ముమ్మరం చేయడమేకాక, డ్రోన్లు, మాదక ద్రవ్యాలను పసిగట్టే జాగిలాలు (బన్నీ, రీటా) సహాయంతో కీలక ప్రాంతాలలో తనిఖీలు చేపట్టాం. రవాణా మార్గాలు, అటవీ ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించాము అన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం పై సమాచారం అందించడానికి టోల్ ఫ్రీ నెంబర్:1972, 100/112, లేదా 9392918196 నంబర్లను సంప్రదించవచ్చున్నారు. ఇలాంటి సమాచారం పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈకార్యక్రమం అనంతరం కలెక్టర్, జిల్లా ఎస్పీ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి హాజరైన వారితో డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చెయించారు. అనంతరం పోలీస్, ఎక్సయిజ్, రెవెన్యూ శాఖల సిబ్బంది , వార్డు సచివాలయల సిబ్బంది, ఎన్.సీ.సీ. విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉన్నత పాఠశాల, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీని అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియం నుండి పెంటకోట భవనం వరకు నిర్వహించారు. ర్యా లీని జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా తో కలిసి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జెండా ఊపి ప్రారంభించారు. సే నో టు డ్రగ్స్ %-% సే యెస్ టు లైఫ్, డ్రగ్స్ వద్దు %-% ప్రాణం ముద్దు, యువత మేలుకో %-% మత్తు నుంచి తేరుకో అనే నినాదాలతో విద్యార్థులు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సయిజ్ శాఖ సహాయ కమిషనర్ సూర్జిత్ సింగ్, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి సుదీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలాజీ, అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, అనకాపల్లి డి. ఎస్పీ శ్రావణి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర బాబు, జిల్లా బి జె పి అధ్యక్షులు డి.పరమేశ్వర రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి సుజాత, మండల ప్రత్యేక అధికారి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎస్ వి ఎస్ సుబ్బలక్ష్మి, సీ ఐ లు, ఎక్సయిజ్ సీ ఐ లు, ఎస్ ఐ లు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఆశా వర్కర్లు, ఎ ఎన్ ఎం లు, అంగన్వాడీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఎన్ సీ సీ విద్యార్థులు, పాఠశాల, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, యువత, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## సాంకేతికలో యంగ్ ఇండియన్స్ డ్రగ్ దుర్వినియోగం పై అవగాహన సదస్సు






**మధురవాడ పెన్ సత్తా జూన్ 26:**

మధురవాడ లోని సాంకేతిక విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కాలేజీ లో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ నిరోధక దినోత్సవం సందర్భంగా యంగ్ ఇండియన్స్ హెల్త్ చైర్ విభాగం ఆధ్వర్యంలో సేయింగ్ నో టూ టుబాకో అండ్ డ్రగ్స్ అనే థీమ్‌తో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యంగ్ ఇండియన్స్ హెల్త్ చైర్ ప్రతినిధి దేవ్ ఆర్యన్ నార్ల విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగిస్తూ, మత్తు పదార్థాలు, పొగతాగే పదార్థాలు, మద్యం వంటివి ఆరోగ్యానికి కలిగించే ప్రమాదాలను వివరించారు. అలాంటి అలవాట్లను ప్రోత్సహించే వ్యక్తులతో దూరంగా ఉండాలని, యువత దేశాభివృద్ధికి కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా, కళాశాల విద్యార్థులు మాదకద్రవ్య వినియోగాన్ని నిరోధించేందుకు సృజనాత్మక వీడియోలు, రీల్స్ రూపంలో తమ అవగాహనను వ్యక్త పరుస్తూ పోటీలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆళ్వార్ దాస్ గ్రూప్ సెక్రటరీ, కరస్పాండెంట్ డా. ఎస్. వి. హెచ్. రాజేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాహుల్ ఆళ్వార్ దాస్, సుంకరి రాహుల్ ఆళ్వార్ దాస్, క్యాంపస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మధు భట్, అడ్మిషన్స్ ఆఫీసర్ ఏ. నాగేశ్వర రావు, హెచ్.ఆర్ సిఆర్ఎం అధికారి అక్షత కొండూర్, క్రియేటివ్ డైరెక్టర్ విష్ణు కొండూర్, అకడమిక్ డైరెక్టర్ వి. శివరాం ప్రసాద్, ప్రిన్సిపాల్ డా. టి. వి. రామకృష్ణ పాల్గొన్నారు.

## గోదావరి జిల్లాల పర్యాటక కేంద్ర ప్రాజెక్టు ఈ అఖండ గోదావరి

**రాజమండ్రి**రూ. 94.44 కోట్ల అంచనా వ్యయంతో అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగడం శుభ సందర్భంగా భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.ప్రాజెక్టులో భాగంగా హేవలాక్ బ్రిడ్జి, బ్రిడ్జిలంక, పుష్కర్ ఘాట్, కడియం నర్సరీలు, నిడదవోలు కోట సత్తెమ్మ దేవాలయం,గోదావరి కాలువను సర్క్యూట్ గా ఏర్పాటు చేయనున్నాం. అఖండ గోదావరి ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారు చేసుకొని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను న్యూఢిల్లీలో కలిశాం..తొలి నుండిసంపూర్ణ సహకారం అందించి ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చారని అన్నారు.అఖండ గోదావరి ప్రాజెక్టుకు సహకరించినందుకు కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు. సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనల మేరకు ఈ ప్రాజెక్టును మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరవ చూపించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీలకు ధన్యవాదాలని అన్నారు. 127 ఏళ్ల క్రితం బ్రిటీష్ వారు నిర్మించిన హేవలాక్ వంతెనను సుందర పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. హేవలాక్ వంతెనను కొత్త రూపు తేవాలన్న ఆలోచనకు చాలా కాలంగా ప్రయత్నం జరుగుతున్నా కార్యరూపం దాల్చలేదు. ఈ ప్రయత్నాలను కార్యరూపంలోకి తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం వేస్తున్న తొలి మెట్టు అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమమని అన్నారు.

## చోడవరం ఆస్పత్రికి అంబులెన్స్

### 5 ఏళ్ల తర్వాత మరామ్మతులు




**చోడవరం పెన్ సత్తా జూన్26:**

అప్పటి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు చోడవరం ప్రాంత వాసులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి 2019లో అంబులెన్స్ ఏర్పాటు చేశారు. ఒక ఏడాది తిరిగిన తర్వాత కనీసం మరమతులు కూడా చేయించకుండా మూలన పెట్టారు. 2020 నుండి ఇప్పటివరకు చిన్న చిన్న మరామతులకు కూడా నోచుకోకపోవడంతో మూలన ఉంది. 2019లో అంబులెన్స్ వచ్చిన తర్వాత ఏడాదిలో టైర్లు అరిగిపోయాయి. అప్పటినుండి ఎవరూ పట్టించుకోకపోవడంతో రోగులు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి, విశాఖ కేజీహెచ్ కు వెళ్లాలంటే ప్రైవేటు అంబులెన్స్ లేదా కారులో వెళ్లేవారు. ఎక్కువ ఖర్చు అయ్యేది. ఇప్పుడు టైర్లు, ఇంజన్ ఆయిల్, బ్యాటరీ వేయించి బాగు చేయించడంతో లైన్ లో పడింది. గురువారం నుండి రోగులకు అంబులెన్స్ అందుబాటులో ఉంది.

## ఆలయ నిర్మాణాలకు సహకరిస్తున్న చప్పగడ్డ సోదరులు



**చోడవరం పెన్ సత్తా జూన్26:**

మండలంలోని గవరవరం గ్రామంలో చప్పగడ్డ అప్పలనాయుడు కుమారులు చప్పగడ్డ శ్రీనివాసరావు (పోస్ట్ శ్రీను), చప్పగడ్డ రామకృష్ణ ఆలయాల నిర్మాణానికి ఆర్థికంగా సహకరిస్తున్నారు. గతంలో రామాలయం నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయగా, ఇప్పుడు ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఆర్థికంగా సహాయం చేసారు. ఇద్దరు అన్నదమ్ములు సేవా కార్యక్రమాలు చేస్తుండడంతో పలువురు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

### సబ్బులకోసం ఎగబడ్డ జనాలు

**మంచిర్యాల:**ఇల్లు కాలి ఒక్కడు ఏడిస్తే... ఇంట్లో ఉన్నది దోచుకెళ్ళడానికి ఏం లేకపాయే అని ఏడ్చినట్టు ఉంది కొందరి తీరు... మంచిర్యాల జిల్లాలో కొందరి వ్యవహారం ఇలాంటి సామెత లాగే నే అనిపిస్తుంది... మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మున్సిపాలిటి పరిధిలోని ఇటిక్యాల సమీపంలో జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. మరికొందరికి గాయాలు అయ్యాయి. ఎదురెదురుగా ఢీకొన్న లారీలు నుజ్జు నుజ్జు అయ్యాయి. అయితే ఇందులో ఒక లారీ సంతూరు సబ్బుల లోడ్ తో వెళ్తున్న లారీ ప్రమాదానికి గురయ్యింది. దీంతో సబ్బులు బయట పడ్డాయి, ఇదే అదునుగా భావించిన జనం ఎగబడి దొరికిన సబ్బులను దొరికినట్టు సంచుల్లో నింపుకుని వెళ్లారు, ప్రమాదం జరిగిందనే మానవత్వాన్ని మరిచి దొంగతనానికి పాల్పడిన తీరుపై పలువురు ముక్కున వేలేసుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని, మృతి చెందిన డ్రైవర్ మృత దేహాన్ని లక్షెట్టి పేట ప్రభుత్వాసుపత్రీ కి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

### రోబ్లెక్స్ గేమింగ్ పై చర్యలు తీసుకోవాలి

### జనసేన నేత కిరణ్ రాయల్

**తిరుమల**తిరుమల యాత్రపై రోబ్లెక్స్ కంపెనీ గేమింగ్ యాప్ సృష్టించి భక్తులను మోసగిస్తుందని జనసేన నేత కిరణ్ రాయల్ ఆరోపించారు. భక్తుల సెంటిమెంట్ ను ఉపయోగించుకొని, సోషియల్ మీడియాలో నయా మోసాలు చేస్తోందని అన్నారు. సదరు కంపెనీపై అయన టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు కు పిర్యాదు చేసారు.తిరుమల మీద గేమ్ డిజిన్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు ను కోరారు. దీనిపై స్పందించిని ఛైర్మన్ వెంటనే చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారులను అదేశించారు.తిరుపతి నుండి తిరుమల ప్రయాణం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి శ్రీవారి ఆలయం, దైవదర్శనం చేసుకొనే దృశ్యాలతో రోబ్లెక్స్ కంపెనీ యాప్ రూపొందించింది.ఛైర్మన్ మాట్లాడుతూ దైవ భక్తిని .అదను గాచేసుకొని డాలర్స్ రూపంలో అన్ లైన్ లో వసూలు చేసినట్లు మాకు ఫిర్యాదు అందింది. స్వలాభం కోసం తిరుమల దృశ్యాలతో అక్రమాలను పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

### ఆరుగురు ఎర్రచందనం

### స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష

### ఒకొక్కరికి రూ.6లక్షల జరిమానా

### సంచలన తీర్పు వెల్లడించిన

### ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి

**తిరుపతి**ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఆరుగురు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, ఒకొక్కరికి రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గురువారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ అధికారులు గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 04/2017 కేసులో ఆరుగురు ముద్దాయిలు అరెస్టయ్యారు. వీరు తిరుపతి జిల్లాకు చెందిన చాంద్ బాషా, అవినాష్, మర్రిచెట్టు నాగరాజు, ధనశేఖర్ ఎలియాస్ ధనంజయులు, వరదరాజులు ఎలియాస్ వరదయ్య, మూడే నాగరాజు ఎలియాస్ గుడుంబా నాగరాజు ఎలియాస్ నాగరాజు నాయక్ కాగా, ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ కరకంబాడీ ఫారెస్ట్ బీటు, టీఏన్ పాలెం సెక్షన్ ఎస్వీఎంపీ తిరుపతి రేంజ్ లో పట్టుబడ్డారు. వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఆరుగురు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద అయిన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడమే కాకుండా, అడవిలోకి అక్రమ ప్రవేశం చేసిన నేరస్తులకు కూడా ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు అధికారులు తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని అభినందించారు.

### భూపాలపల్లిలో డ్రగ్స్ అవగాహనా ర్యాలీ

**జయశంకర్ భూపాలపల్లి**అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. భూపాలపల్లి లోని అంబేద్కర్ స్టేడియం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థులతో ర్యాలీ గా అధికారులు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, కోర్డు న్యాయమూర్తులు, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు పాల్గొన్నారు.

### రైలు పట్టాలపై కారు నడిపిన యువతి

### పలు రైళ్లకు అంతరాయం

**శంకర్ పల్లి**నాగుల పల్లి నుండి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై కారు నడుపుతూ యువతీ హల్ చల్ చేసింది. నాగులపల్లిలో స్థానికులు గమనించి కారు ను అడ్డుకున్నప్పటికీ పట్టాలపై వేగంగా కారు నడుపుతూ హల్చల్ చేసింది. గమనించిన రైలు పైలెట్ ట్రైన్ ను నిలిపివేశాడు. ఈ నేపథ్యంలో పట్టాలపై మార్గమధ్యంలో పలు రైళ్లు ఆగిపోయాయి. గంటల తరబడి రైల్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న శంకరపల్లి పోలీసులు యువతి ని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

# యువతను నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాలు







### ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు

**చోడవరం పెన్ సత్తా జూన్26:**

మాదకద్రవ్యాలు యువత జీవితాలను నిర్వీర్యం చేస్తున్నాయని, ఒత్తిడి నుండి తాత్కాలికంగా ఉపశమనం పొందడానికి గంజాయి, మద్యం వంటి మాదకద్రవ్యాలు తీసుకుంటున్నారని, ఆ తర్వాత అవి అలవాటుగా మారి యువత జీవితాలను నాశనం చేస్తుందని చోడవరం ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక గర్ల్స్ హైస్కూల్ నుండి సుమారు 2 వేల మంది పోలీసు, మండల ప్రజా పరిషత్తు, రెవిన్యూ, పంచాయతీ అధికారులు, నాయకులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, అంగనవాడి కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది భారీ ర్యాలీగా కొత్తూరు జంక్షన్ వరకు వచ్చి అక్కడ అందరూ ప్రతిజ్ఞ %ళి01:04, 27/06/2025రి ఖఅఱశ్రీఎబఝుతీ ్రావఅయ్ఫ్తుఞు%: ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆర్టిసి కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి కొత్తూరు జంక్షన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు మాట్లాడుతూ.... మాదకద్రవ్యాలు వాడకాన్ని నియంత్రిస్తూ, యువతను చిత్తు చేస్తున్న మత్తు వ్యసనాలను సమాజం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎం.దేవ ప్రసాద్, చోడవరం సీఐ పి.అప్పలరాజు, ఎస్ఐ లు బి.జోగారావు, బి.నాగ కార్తీక్, ఎంపీడీవో పి.వి.ఎన్.జే ఆంజనేయులు, ఈవోఆర్డి మహేష్, పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, విశాఖ డైయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, సర్పంచ్ బంది నూకాలమ్మ, గూనూరు పెద్ద అచ్చిబాబు, మండల టిడిపి అధ్యక్షులు కనిశెట్టి మచ్చిరాజు, టౌన్ టిడిపి అధ్యక్షులు ఎర్రంశెట్టి చిన్న, యూత్ నాయకులు సకురు కోటేశ్వరరావు, గర్ల్స్ హైస్కూల్ ఛైర్మన్ గుమ్మాల సత్య సత్తిబాబు, జనసేన నాయకులు సిరిపురపు రమేష్, గూనూరు మూలునాయుడు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కందర్ప రమణ మూర్తి, టిడిపి నాయకులు దేవరపల్లి వెంకట అప్పారావు, దారా నూకరాజు, ఏడువాక లక్ష్మణ్ కుమార్, పొలిమేర బాలాజీ, గొర్లె సుధాకర్, ఈర్లె శ్రీను, గండి నాయుడు, గూనూరు సురేష్, పల్లేల గోపి, డికె శ్రీను, దాడి నాగ అప్పారావు, పప్పు శ్రీను, మల్లిబాబు, కార్తీక్, ఆర్టీవో చిన్న, టి.శ్రీను, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, బాలబోయిన దేముల్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, భారీగా విద్యార్థులు పాల్గొన్నారు.

# బైక్‌లపై టోల్ వసూలు చేసే ఉద్దేశమే లేదు

ఢిల్లీ: జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు జులై 15 నుంచి టోల్ ఫీజు వసూలు చేయనుందని వస్తున్న వార్తలపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. అలాంటి వార్తల్లో వాస్తవం లేదని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. టూవీలర్లకు టోల్ వసూలు చేసే ఉద్దేశమే లేదని తెలిపారు. కొన్ని మీడియా సంస్థలు ప్రజలను



తప్పుదారి పట్టించే వార్తలను వ్యాప్తి చేస్తున్నాయని మండిపడ్డారు. టూ వీలర్ల టోల్ పన్నుపై పూర్తి మినహాయింపు కొనసాగుతుందన్న గడ్కరీ, వాస్తవాలు తెలియకుండా తప్పుడు వార్తలను వ్యాప్తి చేయడం సరికాదన్నారు. ఎన్‌హెచ్ఏఐ కూడా ఈ అంశంపై స్పష్టతనిస్తూ ఎక్స్ వేదికగా స్పందించింది. టూవీలర్స్‌కు టోల్ ఫీజు వసూలుపై వస్తున్న వార్తలు ఫేక్‌న్యూస్ అని స్పష్టం చేసింది. జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు ఉచిత ప్రయాణం ఎత్తివేయనుందని అంతకుముందు కొన్ని కథనాలు పేర్కొన్నాయి. జులై 15 నుంచి ఛార్జీలను వసూలు చేయనున్నట్లు తెలిపాయి. ఈ క్రమంలోనే ఈ వార్తలను ఖండిస్తూ కేంద్రం ప్రకటన విడుదల చేసింది.కాగా, ఇటీవలె హైవేలపై రాకపోకలు సాగించే వాహనదారులకు ఊరట కలిగించే శుభవార్త చెప్పింది కేంద్రం. దేశవ్యాప్తంగా హైవే ప్రయాణాన్ని మరింత సులభతరం చేసే దిశగా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. కేవలం రూ. 3వేలతో ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను తీసుకువచ్చింది. దీంతో దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై నిశ్చింతగా, సాఫీగా ఏడాదంతా రాకపోకలు సాగించొచ్చు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచే వార్షిక పాస్‌ల జారీ ప్రక్రియ మొదలవుతుందని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఫాస్టాగ్ వార్షిక పాస్‌ల జారీ కోసం త్వరలోనే రాజ్‌మార్గ్ యాత్రా యాప్‌తో పాటు ఎన్‌హెచ్ఏఐ ఎంఆర్‌టీహెచ్ అధికారిక వెబ్‌సైట్లలో ప్రత్యేకమైన లింక్ యాక్టివేట్ అవుతుందని గడ్కరీ వివరించారు.అయితే, ఫాస్టాగ్ వార్షిక పాస్ అనేది యాక్టివేట్ చేసుకున్న తేదీ నుంచి ఏడాది పాటు పనిచేస్తుంది. ఈ వ్యవధిలో దేశంలోని అన్ని జాతీయ రహదారులపై గరిష్ఠంగా 200 వాహన ట్రిప్పులు మాత్రమే ప్రయాణించొచ్చు. 200 వాహన ట్రిప్పులు లేదా ఏడాది వ్యవధి ఈ రెండింటిలో ఏది ముందు వస్తే అప్పటితో ఫాస్టాగ్ వార్షిక పాస్ చెల్లుబాటు గడువు అయిపోతుంది. ఆ తర్వాత మళ్లీ రూ.3వేల ఫీజును చెల్లించి, దాన్ని రెన్యూవల్ చేసుకోవాలి.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

### యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి

### డాక్టర్ అడ్డాల సత్యనారాయణ

**కాకినాడ.** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరిగింది. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్య భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆదిత్య డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు వ్యక్తిగత, కుటుంబ జీవనాన్ని అధోగతి పాలు చేస్తాయని అన్నారు. విద్యార్థి యువత ఆరోగ్య భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోస్టర్లు తయారు చేసిన విద్యార్థులను డాక్టర్ అడ్డాల అభినందించారు. అనంతరం కాకినాడ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన




ర్యాలీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. భానుగుడి కూడలి వద్ద జరిగిన మానవహారంలో పాల్గొని,మాదకద్రవ్యాల వ్యతిరేకతకు మద్దతుగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐ డి ఏ, ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి,అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వర రావు, సీనియర్ వాలంటీర్ శ్రీ కళ్యాణ్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

### బల్కంపేట అమ్మావారి కళ్యాణం

### ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానం

**హైదరాబాద్**బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణానికి రావాలంటూ మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ఆహ్వానాన్ని అందజేశారు. ఈ మేరకు గురువారం వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో ఆలయ అధికారులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ ట్రస్టీ ఛైర్మన్ సాయిబాబా గౌడ్, ఇూ మహేందర్ గౌడ్, సూపరింటెండెంట్ హైమావతి, అమీర్ పేట డివిజన్ ఃఖీూ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, బలరాం, వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కరివేపాకులో చెప్పలేనన్ని లాభాలు !

కరివేపాకులను మనం నిత్యం పలు రకాల వంటల్లో వేస్తుంటాం. వంటకాల్లో వచ్చే కరివేపాకులను దాదాపుగా చాలా మంది తినరు. పడేస్తుంటారు. కానీ ఆయుర్వేద ప్రకారం చూస్తే కరివేపాకు అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. కరివేపాకును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. దీని రుచి కారణంగా చాలా మంది దీన్ని తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ ఇది అందించే ప్రయోజనాల గురించి తెలిస్తే మాత్రం ఈ ఆకులను తినకుండా విడిచిపెట్టలేరు. కరివేపాకులను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని రోజూ అన్నంలో మొదటి ముద్దగా తినవచ్చు. లేదా కరివేపాకుల రసాన్ని రోజూ నీటిలో కలిపి తాగవచ్చు. ఉదయం పరగడుపునే గుప్పెడు కరివేపాకులను నేరుగా అలాగే నమిలి తినవచ్చు. ఇలా కరివేపాకులను ఏ రకంగా తీసుకున్నా కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

గ్యాస్ నుంచి విముక్తి..

కరివేపాకుల్లో ఆల్కలాయిడ్స్, మహానింబిన్, ముర్రాయనోల్, గ్లైకోసైడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు తదితర శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అలాగే విటమిన్లు ఎ, బి, సి, ఇ కూడా ఉంటాయి. ఇవన్నీ శరీరంలో ఉన్న ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించేందుకు సహాయం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, అంతర్గత వాపులు తగ్గుతాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. నాడీ సంబంధ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. కరివేపాకులను తినడం వల్ల జీర్ణాశయంలో పలు ఎంజైమ్ లు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్దకం, వికారం, వాంతికి వచ్చినట్లు అనిపించడం వంటి సమస్యల నుంచి కూడా విముక్తి లభిస్తుంది.

డయాబెటిస్ అదుపులో..

కరివేపాకులలో యాంటీ హైపర్ గ్లైసీమిక్ గుణాలు ఉంటాయి. అంటే ఇవి షుగర్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాయన్నమాట. కరివేపాకులను తింటుంటే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్



అదుపులో ఉంటుంది. కరివేపాకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. రోజూ కరివేపాకులను పరగడుపునే తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. కరివేపాకులలో ఉండే ఫైటో స్టెరాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

శిరోజాల సంరక్షణ..

కరివేపాకులను తింటున్నా లేదా నేరుగా జుట్టుకు హెయిర్ ప్యాక్‌లా అప్లై చేస్తున్నా శిరోజాలు రాలడం తగ్గిపోతుంది. జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరిగి దృఢంగా మారుతుంది. అయితే హెయిర్ ప్యాక్‌లా వాడితే చుండ్రు సమస్య నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. సహజసిద్ధమైన నిగారింపు శిరోజాలకు వస్తుంది. జుట్టు చివర్లు చిట్లిపోవడం తగ్గుతుంది. కరివేపాకులను రోజూ తినడం వల్ల శరీరంలోని కొవ్వు మంచు గడ్డలా కరిగిపోతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వు కరుగుతుంది. దీంతో బరువు తగ్గుతారు. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు లేదా బరువు నియంత్రణలో ఉండాలి అనుకునే వారు రోజూ కరివేపాకులను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఇలా కరివేపాకులను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## కాలిఫ్లవర్‌ను ఇలా తీసుకోండి..

### ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..!



మార్కెట్‌కు వెళితే మనకు అనేక రకాల కూరగాయలు అందుబాటులో ఉంటాయి. వాటిల్లో కాలిఫ్లవర్ కూడా ఒకటి. దీని నుంచి వచ్చే వాసన కారణంగా చాలా మంది కాలిఫ్లవర్‌ను తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ బయట ఫాస్ట్ ఫుడ్ బండ్లపై చేసే గోబీ మంచూరియా వంటి వాటిని మాత్రం ఎంతో ఇష్టంగా తింటారు. అయితే వాస్తవానికి కాలిఫ్లవర్ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని మనం అనేక రకాలుగా తినవచ్చు. కాస్త ఉడకబెట్టి పచ్చి కూరగాయలతో కలిపి సలాడ్‌లా తినవచ్చు. పెనంపై కాస్త నెయ్యి వేసి కాలిఫ్లవర్‌ను రోస్ట్ చేసి తింటే రుచి అదిరిపోతుంది. అలాగే కూరల రూపంలోనూ తినవచ్చు. సూప్‌లు, ఇతర వంటకాలు కూడా చేసి తినవచ్చు. ఇలా కాలిఫ్లవర్‌ను ఏ రూపంలో తిన్నా కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలే కలుగుతాయి. పలు పోషకాలను కూడా పొందవచ్చు.

### బీపీ రీడింగ్ ఎప్పుడు తీసుకోవాలి?

తొలి రక్తపోటు (బీపీ) రీడింగ్‌కు పొద్దున నిద్ర లేచిన అర్ధగంట తర్వాత సమయం సరైందని నిపుణుల మాట. అయితే, ఏమీ తినకూడదు. కాఫీ లాంటి ద్రవ పదార్థాలు తాగకూడదు. నీళ్లు ఫర్వాలేదు. ఇప్పుడే ఎందుకంటే నిద్ర లేవగానే మీ శరీరం నిద్ర మత్తు నుంచి బయటపడటానికి చూస్తుంటుంది. కాబట్టి, నిద్ర లేచిన వెంబడే బీపీ రీడింగ్స్ సరిగ్గా రాకపోవచ్చు.

రాత్రి పడుకునే ముందు

రోజులో రెండోసారి బీపీ రీడింగ్ తీసుకోవడానికి నిద్రకు ముందు అనువైన సమయం. కాకపోతే రాత్రి భోజనం చేసిన రెండు గంటల తర్వాత తీసుకోవాలి. ఇది రోజులో మీ బీపీ ఎలా మారిందో తెలుసుకోవడానికి ఉపకరిస్తుంది. మీ గుండె, రక్త నాళాల ఆరోగ్యం గురించి పూర్తి సమాచారం ఇస్తుంది.

ఎంత తరచుగా?

ఇంటి దగ్గరే బీపీ చూసుకునేవాళ్లు రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో కనీసం రెండుసార్లు రీడింగ్ తీసుకోవాలి. వేర్వేరు సమయాల్లో రీడింగ్ తీసుకోవడం వల్ల బీపీ కచ్చితత్వం తెలిసి వస్తుంది. ఇక ఒకేసారి రెండు రీడింగులు తీసుకోవాలనుకుంటే మొదటి దాని తర్వాత మూడు నిమిషాలు ఆగాలి. ఆ తర్వాత రెండిటినీ నమోదు చేసుకోవాలి. రెండిటి మధ్య తేడా ఎక్కువగా ఉంటే మూడోది అవసరమవుతుంది. ఆ తర్వాత మూడిటి సగటు లెక్కించాలి. బీపీ మిషన్ ఒకేదానిని వాడాలి. శరీరం ఒకే భంగిమలో ఉండాలి.

## మోకాళ్ల నొప్పులకు నో!


సాధారణంగా వయసు పెరిగేకొద్దీ కీళ్లు అరిగి నొప్పులు మొదలవుతాయి. కానీ, ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లతో చిన్న వయసులోనే కీళ్ల సమస్యలు పలకరిస్తున్నాయి. శరీరంలో క్యాల్షియం, ప్రొటీన్ లోపం వల్ల మోకాలి నొప్పులు వస్తుంటాయి. అయితే, కొన్నిరకాల ఆహార పదార్థాలతో ఈ సమస్య నుంచి బయటపడొచ్చని అంటున్నారు నిపుణులు.

యాంటి ఆక్సిడెంట్లు, యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలతో నిండిన పసుపు సహజసిద్ధంగానే ఆర్థరైటిస్‌ను నివారిస్తుంది. దీన్ని ఆహారంలో భాగం చేసుకుంటే.. మంచి ఫలితం కనిపిస్తుంది.

వెల్లుల్లిలో యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు, యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

అల్లంలో ఉండే యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు.. మోకాళ్ల నొప్పులను సమర్థంగా తగ్గిస్తాయి. తాజా అల్లంతోపాటు శొంఠి రూపంలో తీసుకున్నా.. నొప్పులు తగ్గుముఖం పడతాయి.

వాల్‌నట్స్, బాదం, అవిసెలు, చియా, పైన్ గింజల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి కీళ్లవాపును



తగ్గించడంలో సమర్థంగా పనిచేస్తాయి.

యాపిల్స్, ఆప్రికాట్, క్రాన్ బెర్రీస్ వంటి పండ్లలో యాంటి ఆక్సిడెంట్లు పుష్కలం. ఇవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ని తొలగిస్తాయి. నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి.

ఆకుకూరల్లోనూ విటమిన్లు, ఖనిజాలు, యాంటి ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవి ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలో ముందుంటాయి. బ్రకొలీ, కేల్, పాలకూర వంటి ఆకుకూరలు మోకాళ్ల నొప్పులను అదుపులో ఉంచుతాయి.


## ఇకపై ద్విచక్ర వాహనాలకూ టోల్ ఫీజు.. త్వరలో ప్రకటన..?

జాతీయ రహదారులపై ఇప్పటి వరకూ ద్విచక్ర వాహనాలకు టోల్ నుంచి మినహాయింపు ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఇకపై టూవీలర్స్ కూడా టోల్ కట్టాల్సి ఉంటుందట. ద్విచక్ర వాహనాల నుంచి టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. జాతీయ రహదారులపై ఇప్పటి వరకూ ఫోర్ వీలర్స్, ఇతర పెద్ద వాహనాలకు మాత్రమే టోల్ ఫీజు వసూలు చేస్తున్నారు. దీంతో ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల ఆటోలు టోల్ కట్టకుండానే జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నాయి. అయితే, ఈ విధానంలో మార్పునకు కేంద్రం శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. వచ్చే నెల అంటే జులై 15 నుంచి జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు టోల్ వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. త్వరలోనే ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉందని జాతీయ మీడియా పేర్కొంది. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటే ద్విచక్ర వాహనదారుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశం ఉంది.




## సగం ధరకే మలేరియా వ్యాక్సిన్.. ప్రకటించిన భారత్ బయోటెక్ చైర్మన్..!


ప్రపంచంలోనే తొలి పిల్లల మలేరియా వ్యాక్సిన్ తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకురానున్నట్లు భారత్ బయోటెక్ ప్రకటించింది. హైదరాబాద్‌కు చెందిన ఫార్మా దిగ్గజం 2028 నాటికి వ్యాక్సిన్ ధరను సగానికి పైగా తగ్గిస్తామని ప్రకటించింది. దాంతో వ్యాక్సిన్ రూ.429కే అందుబాటులోకి రానున్నది. భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్, జీఎస్‌కే పీఎల్‌సీ తాము అభివృద్ధి చేస్తున్న ఆర్‌టీఎస్-ఎస్ వ్యాక్సిన్‌ను తగ్గిస్తామని ప్రకటించాయి. గతంలో వ్యాక్సిన్ ధర రూ.859కు అందుబాటులో ఉండేది. ప్రస్తుతం ధర కనీసం 60శాతం తగ్గనున్నది. ౦ండు కంపెనీలు వ్యాక్సిన్ల తయారీ ప్రక్రియను మెరుగుపరచడంతో పాటు ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడం, ఖర్చులను తగ్గించుకొని తక్కువ లాభాల ద్వారా వ్యాక్సిన్‌ను 2028 నాటికి వ్యాక్సిన్‌ను తగ్గిస్తామని రెండు కంపెనీలు ప్రకటించాయి. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఆఫ్రికా, భారత్ వంటి ప్రభావిత దేశాల్లో పిల్లలకు మలేరియా సోకకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ వ్యాక్సిన్లు వేయనున్నారు. వాస్తవానికి ఏటా ఐదులక్షల మందికిపైగా పిల్లలు మలేరియా బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో ఆఫ్రికాలో పిల్లలకు తక్కువ ధరకే మలేరియా వ్యాక్సిన్లు అందించేందుకు వ్యాక్సిన్ అలయన్స్ (గ్లాక్సోస్మిత్‌క్లైన్) గవి అనే స్వచ్ఛంద సంస్థ పని చేస్తోంది. ఈ సంస్థకు జీఎస్‌కే వ్యాక్సిన్లు సరఫరా చేస్తూ వస్తున్నది. ఈ సందర్భంగా భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లా




మాట్లాడుతూ.. జీఎస్‌కే, పాత్ తదితర ఫార్మా కంపెనీలు కలిసి ఆర్‌టీఎస్-ఎస్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఈ వ్యాక్సిన్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదం లభించిందని.. జీఎస్‌కే ఈ వ్యాక్సిన్ టెక్నాలజీని భారత్ బయోటెక్‌కు బదిలీ చేసిందని చెప్పారు. వ్యాక్సిన్‌ను తయారు చేసేందుకు గవికి సరఫరా చేసేందుకు 2021లోనే ఒప్పందం కుదిరిందన్నారు. వ్యాక్సిన్ల తయారీ, అభివృద్ధి కోసం భారత్ బయోటెక్ 200 మిలియన్ల పెట్టుబడి పెట్టిందన్నారు. చారిత్రాత్మక ప్రకటన ద్వారా కోట్లాది మంది పిల్లలు, కుటుంబాలను మలేరియా భూతం నుంచి కాపాడబోతున్నామన్నారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, ప్రక్రియ మెరుగుదలలు, చౌకైన తయారీ పద్ధతులు, కనీస లాభ విధానం ద్వారా ఈ ధర తగ్గింపు సాధ్యమైంది. మలేరియాను ఎదుర్కోవడానికి శాశ్వత పరిష్కారాన్ని కనుగొనడానికి 2021 నుంచి భారత్ బయోటెక్‌తో కలిసి పనిచేస్తున్నామని జీఎస్‌కే చీఫ్ గ్లోబల్ హెల్త్ ఆఫీసర్ థామస్ బ్రూయర్ అన్నారు.

## కదంతొక్కిన సూచీలు

### సెన్సెక్స్ 700, నిఫ్టీ 200 పాయింట్ల లాభం




ముంబై, జూన్ 25: దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలకు తోడు ఇరాన్-ఇజ్రాయిల్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో మదుపరులు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. ఫలితంగా దేశీయ మార్కెట్లు వరుసగా రెండోరోజు బుధవారం కూడా సూచీలు ఒక్క శాతం వరకు ఎగిశాయి. లాభాల్లో ప్రారంభమైన సూచీలు చివరివరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. ఒక దశలో 750 పాయింట్లకు పైగా ఎగబాకిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 700.40 పాయింట్లు అందుకొని 82,755.51 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 200.40 పాయింట్లు అందుకొని 25,244.75 వద్ద స్థిరపడింది. అమెరికా సూచీలు భారీగా లాభపడటం దేశీయ మార్కెట్లకు కలిసొచ్చిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. చమురు రిటైల్ అవుట్‌లెట్లను ఏర్పాటు చేయడానికి దేశీయ పారిశ్రామిక దిగ్గజాలు ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీలు చేతులు కలపడం కూడా మార్కెట్లో సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందన్నారు.

టైటాన్ 3.61 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది.

దీంతోపాటు ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు రెండు శాతానికి పైగబాగా బలపడ్డాయి. అలాగే ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, టీసీఎస్, పవర్‌గ్రిడ్, హెచ్‌సీఎల్, ఎటర్నల్, అల్ట్రాటెక్, బజాజ్ ఫైనాన్స్, మారుతి, రిలయన్స్, టాటా స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌యూఎల్, ఎస్బీఐ, సన్‌ఫార్మా, ఐటీసీ, ఎల్‌అండ్‌టీ, అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్స్, టాటా మోటర్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌టీపీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి. యాక్సిస్ బ్యాంక్, కొటక్ బ్యాంక్, బీఈఎల్ షేర్లు మాత్రం నష్టపోయాయి.

# సౌదీకి షాక్ ఇచ్చిన బీసీసీఐ, ఈసీబీ..!

భారత క్రికెట్ నియంత్రణ బోర్డు , ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు సౌదీకి షాక్ ఇచ్చాయి. ఆ దేశ టీ20 లీగ్ ప్రాజెక్టుకు మద్దతు ఇచ్చేందుకు నిరాకరించాయి. సౌదీ టీ20 లీగ్‌ను అడ్డుకునేందుకు రెండుదేశాల బోర్డులు నిర్ణయించాయి. ఈ క్రమంలో రెండు బోర్డులు తమ ఆటగాళ్లు సౌదీ టీ20 ఈగ్‌లో పాల్గొనేందుకు ఎన్‌వోసీ ఇవ్వబోవడం లేదు. సౌదీ టీ20 లీగ్‌లో సుమారు రూ.3,442 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు సమాచారం. ఈ నెలలో లార్డ్స్‌లో జరిగిన ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ సందర్భంగా కొత్త లీగ్‌ను వ్యతిరేకించే విషయంలో ఐక్యంగా ఉండాలని ఈసీబీ, బీసీసీఐ అంగీకరించినట్లుగా బ్రిటిష్ వార్త పత్రిక గార్డియన్ ఓ కథనాన్ని ప్రచురించింది. కొత్త టోర్నీలో ఆడాలనుకునే ఆటగాళ్లకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ చేయకూడదని రెండు బోర్డులు అంగీకారానికి వచ్చాయి. ఐసీసీ వద్ద సైతం లాబీయింగ్ చేయాలని నిర్ణయించినట్లు ఆ నివేదిక తెలిపింది. మరోవైపు, క్రికెట్ ఆస్ట్రేలియా లీగ్‌లో సౌదీ భాగస్వామ్యం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలుస్తున్నది. నివేదిక ప్రకారం.. సౌదీ అరేబియాకు ఆస్ట్రేలియాకు చెందిన ఎస్ఆర్‌జే స్పోర్ట్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ కొత్త లీగ్‌ను ఏర్పాటు చేసేందుకు 400 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి హామీ ఇచ్చింది. ఇందులో, ఎనిమిది జట్లు ప్రతి సంవత్సరం వేర్వేరు వేదికల్లో నాలుగు టోర్నమెంట్లు ఆడతాయి. దీన్ని టెన్నిస్ గ్రాండ్ స్లామ్‌తో



పోలుస్తున్నారు. బిగ్ బాష్ లీగ్ ఫ్రాంచైజీలు పాలకమండలి, రాష్ట్రాల యాజమాన్యంలో ఉన్నందున ప్రైవేట్ పెట్టుబడిదారుల నుంచి లాభాలను ఆర్జించడంపై సీఏ ప్రధానంగా లక్ష్యం పెట్టుకున్నది. ఇదిలా ఉండగా.. ఐసీసీ చైర్మన్‌గా జై షా కొనసాగుతున్నారు. ఈ విషయంలో బీసీసీఐకి మద్దతు తెలుపుతారా? లేకపోతే విరుద్ధంగా వెళ్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే, లీగ్ విషయంలో జై షా బీసీసీఐ విజ్ఞప్తికి విరుద్ధంగా వెళ్లే అవకాశం లేదని నివేదిక పేర్కొంది.

# అలా జరగాలని రాసిపెట్టలేదంతే!

క్రికెటర్ హార్దిక్ పాండ్యాతో రిలేషన్‌పై బాలీవుడ్ నటి ఈషా గుప్తా క్లారిటీ ఇచ్చింది. ఇద్దరూ ప్రేమలో ఉన్నట్లుగా వార్తలు వచ్చాయి. తాజాగా సిద్ధార్థ్ కన్నన్ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈషా గుప్తా తన వ్యక్తిగత జీవితంపై మాట్లాడుతూ స్పష్టతనిచ్చింది. కొంతకాలం ఇద్దరం మాట్లాడుకున్నామని.. కానీ, డేటింగ్ చేస్తున్నట్లు అనుకోలేదని చెప్పింది. కొద్దినెలల పాటు మధ్య మాటలు సాగాయని.. బహుశా ఇది జరుగుతుందేమో, జరగదేమో అన్న దశలో ఉండేవాళ్లమని.. మేం డేటింగ్ దశకు చేరుకోకముందే అది ముగిసిపోయిందని చెప్పారు. దాన్ని డేటింగ్ చెప్పలేమని.. ఒకట్రెండు సార్లు కలిశామని.. ముందే చెప్పినట్లుగా.. కొన్ని నెలల పాటు మాట్లాడుకున్నామని.. ఆ తర్వాత అది ఆగిపోయిందని వివరించారు. నిజంగానే వారిద్దరి మధ్య సంబంధం ఏర్పడే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు ఈశా స్పందిస్తూ.. బహుశా జరిగి ఉండేదేమోనని.. అనుకున్నంత వేగంగా విషయాలు ముందుకు సాగలేదని చెప్పారు.



సమయం, సందర్భం సరిగ్గా కుదరలేదని ఆమె పంచుకున్నారు. ఇద్దరి మధ్యలు ఎలాంటి గొడవలు జరుగలేదని.. మనస్పర్థలు సైతం రాలేదని.. అలా జరగాలని రాసిపెట్టలేదంటే అంటూ వ్యాఖ్యానించారు. అయితే, కాఫీ విత్ కరణ్ హార్దిక్ పాండ్యా సంలచన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కాఫీ విత్ కరణ్' లో షోలో హార్దిక్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఎలాంటి ప్రభావం చూపించలేదని కూడా స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఈషా గుప్తా కెరీర్ విషయానికొస్తే.. ఈశా బాబీ డియోల్‌తో ఎంఎక్స్ ప్లేయర్ వెబ్ సిరీలో నటించింది. ఏక్ బద్నామ్ ఆశ్రమ్-3 పార్ట్ 2లో కనిపించింది. వన్ డే: జస్టిస్ డెలివర్డ్ మూవీలో డీసీపీ లక్ష్మిరాఠి పాత్రలో కనిపించారు. ప్రస్తుతం ఆమె 'హేరా ఫేరీ 3' మూవీలో నటిస్తున్నట్లు సమాచారం.

## రిషబ్ పంత్ క్రికెట్‌కు కొత్త రూపాన్ని ఇస్తున్నడు..

టీమిండియా స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్‌పై ఆస్ట్రేలియా దిగ్గజ ప్లేయర్, టీమిండియా మాజీ కోచ్ గ్రెగ్ చాపెల్ ప్రశంసలు కురిపించారు. లీడ్స్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో బ్యాక్‌టుబ్యాక్ సెంచరీలు చేసిన విషయం తెలిసిందే. పంత్ తొలి ఇన్నింగ్స్‌లో 134, సెకండ్ ఇన్నింగ్స్‌లో 118 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ టీమిండియా ఐదువికెట్ల తేడాతో పరాజయం పాలైంది. ఈ క్రమంలో మాజీ కోచ్ స్పందిస్తూ పంత్ ఎంసీసీ ప్లేయింగ్ మాన్యువల్‌లో లేని షాట్లు ఆడుతున్నాడని..



అతన్ని తొలిసారి చూసినప్పుడు తనకు ఆడమ్ గిల్‌క్రిస్ట్‌కు గుర్తుకు తెచ్చాడని పేర్కొన్నారు. రిషబ్ చాలా వేగంగా పరుగులు చేస్తాడని.. అతని ప్రదర్శన అద్భుతమని పేర్కొన్నారు. పాత రోజుల్లో సాధ్యం కాదని షాట్లు ఆడడం చూడవచ్చని.. అతన్ని చూడడం ఉత్సాహంగా ఉంటుందని చాపెల్ పేర్కొన్నారు. క్రికెట్ మైదానంలో పంత్ ఏం చేయగలడో ఎవరికీ తెలియదని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ తెలిపారు. మొదటి బంతి నుంచి అతని నుంచి ఏమి ఆశించాలో ఎప్పటికీ తెలియదని.. ఏ దశలోనైనా కదులుతూ ర్యాంప్ షాట్స్ ఆడగలడని చెప్పారు. తన బ్యాట్‌తో క్రికెట్‌కు కొత్త రూపాన్ని ఇస్తున్నాడని ప్రశంసించాడు. టీమిండియా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను సైతం ప్రశంసించాడు. గిల్‌కు ఇది గొప్ప టెస్ట్ మ్యాచ్ అని.. మంచి ఆరంభం లభించిందని.. విచారకరంగా ఫలిత్ భారత్‌కు అనుకూలంగా లేదని పేర్కొన్నాడు. మ్యాచ్‌లో చాలా మంచి విషయాలు ఉన్నాయని.. గిల్ కెప్టెన్‌గా, ఆటగాడిగా గొప్ప ఆరంభం అందుకున్నాడని.. అయితే ఫలితం మాత్రం లభించలేదన్నాడు. క్యాచ్‌లు జారవిడవకుండా ఉండి.. లోయర్ ఆర్డర్ మెరుగైన ప్రదర్శన ఇచ్చి ఉంటే ఫలితం భిన్నంగా ఉండేదని చాపెల్ చెప్పుకొచ్చారు.


## క్రికెట్ టీమ్‌ను కొన్న సల్మాన్ ఖాన్

ముంబై : బాలీవుడ్ అగ్రనటుడు సల్మాన్ ఖాన్ క్రికెట్ టీమ్‌కు ఓనర్ అయ్యాడు. గత రెండు సీజన్లుగా దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను అలరిస్తున్న ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ (ఐఎస్‌పీఎల్)లో సల్లూ భాయ్.. ఢిల్లీ ఫ్రాంచైజీని దక్కించుకున్నాడు. టెన్నిస్ బాల్‌తో ఆడే ఈ టోర్నీలో ఇదివరకే అమితాబ్ బచ్చన్ (ముంబై), సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్ (కోల్‌కతా), అక్షయ్ కుమార్ (శ్రీనగర్), హృతిక్ రోషన్ (బెంగళూరు), రామ్‌చరణ్ (హైదరాబాద్), సూర్య (చెన్నై) వంటి సెలబ్రిటీలు ఫ్రాంచైజీలను కలిగిఉండగా తాజాగా ఈ జాబితాలో సల్మాన్ చేరాడు. సల్మాన్ ఈ టోర్నీలో భాగస్వామి అయ్యాడని ఐఎస్‌పీఎల్ కమిషనర్ సూరజ్ సమత్ ధృవీకరించాడు. త్వరలోనే అహ్మదబాద్ ఫ్రాంచైజీ ఓనర్ వివరాలు వెల్లడిస్తామని ఆయన అన్నారు.

## అభిమానులకు బంపరాఫర్..!

నేషనల్ క్రష్ టాలీవుడ్ నటి రష్మిక మందన్నా తమ అభిమానులకు బంపరాఫర్ ప్రకటించింది. తన కొత్త సినిమా టైటిల్‌ను సరిగ్గా చెబితే తానే అభిమానులను స్వయంగా కలుస్తానని రష్మిక మందన ప్రకటించింది. ఈ సినిమాకు సంబంధించిన ఒక పోస్టర్‌ను విడుదల చేస్తూ ఈ విషయాన్ని పంచుకుంది ఈ భామ. ఈ పోస్టర్ చూస్తే.. రష్మిక ఇందులో వారియర్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. పిరీయాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. అన్‌ఫార్ములా బ్యానర్‌పై ఈ సినిమా రాబోతుంది. ఇటీవల కుబేరా సినిమాతో మరో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ భామ. ఛావాతో ఇప్పటికే ఈ ఏడాది సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్న ఈ అమ్మడు కుబేరతో మరో హిట్‌ను అందుకుంది.





## 2027లో 'బిచ్చగాడు 3'

తమిళ నటుడు విజయ్ ఆంటోనీ ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'మార్గన్' క్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తుండగా.. విజయ్ ఆంటోనీ ఫిలింస్ కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ ఆంటోనీ నిర్మిస్తుంది. ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాను తెలుగులో సురేష్ ప్రొడక్షన్ విడుదల చేయబోతుంది. ఈ సందర్భంగా తెలుగు మీడియాతో ముచ్చాటించాడు విజయ్. మంచి కంటెంట్ ఉన్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు ఆదరిస్తారని విజయ్ తెలిపాడు. బిచ్చగాడు సినిమా హిట్ అయినట్లుగానే మార్గన్ సినిమా కూడా తెలుగులో మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు విజయ్. అయితే ఈ మీట్‌లో మీడియా అడుగుతూ.. మీ దర్శకత్వంలో సినిమా ఎప్పుడు వస్తుందని అడుగగా.. విజయ్ సమాధానమిస్తూ.. ప్రస్తుతం నేను బిచ్చగాడు 3 సినిమాను తెరకెక్కిస్తున్నాను. 2027లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఫస్ట్ రెండు పార్టుల కంటే భిన్నంగా ఈ సినిమా ఉండబోతుందని విజయ్ చెప్పుకోచ్చాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఒక సైకో స్విమ్మర్ అమ్మాయిలకు ఒక వింత డ్రగ్‌ను ఇచ్చి హత్య చేస్తుంటాడు. ఈ డ్రగ్ ప్రభావం వల్ల వారి భాదితుల శరీరాలు నల్లగా మారి ప్రాణాలు కోల్పోతాయి. అయితే ఈ కేసును దర్యాప్తు చేసే పోలీస్ అధికారి పాత్రలో విజయ్ ఆంటోనీ కనిపించనున్నారు. దర్యాప్తులో భాగంగా అతను కూడా ఈ డ్రగ్ బారిన పడి, అతని శరీరంలో సగం నల్లగా మారడం ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఈ హత్యల వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి, హంతకుడిని విజయ్ ఆంటోనీ ఎలా పట్టుకుంటాడనేది సినిమా ప్రధాన కథాంశం. ఈ సినిమాలో విజయ్ ఆంటోనీ మేనల్లుడు అజయ్ దిశాన్ విలన్‌గా నటించబోతున్నట్లు సమాచారం. ఈ సినిమా తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.



ప్రియాంక చోప్రా గ్లోబల్ స్థాయిలో పేరున్న నటి. బాలీవుడ్ లో మొదలైన ఆమె ప్రయాణం నేడు హాలీవుడ్ వరకూ వెళ్లింది. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఈ స్థాయికి చేరింది. సాధారణ నటిగా కెరీర్ మొదలు పెట్టి అంచలంచెలుగా ఎదిగింది. ప్రత్యేకించి హాలీవుడ్‌లో పీసీ రేంజ్ లో మరో బాలీవుడ్ నటి సక్సెస్ అవ్వలేదు అన్నది కాదనలేని నిజం. బాలీవుడ్ నుంచి చాలా మంది భామలు హాలీవుడ్ కి వెళ్లారు. కానీ వాళ్లెవ్వరు అందుకోని హైట్స్ ను హాలీవుడ్‌లో పీసీ అందుకుంది. ఈ క్రమంలో భారతీయుల నుంచి ఎన్నో విమర్శలు, సవాళ్లు కూడా ఎదుర్కోంది. వృత్తిలో భాగంగా భారతీయ సంస్కృతిని మట్టిలో కలిపి స్తుంది అన్న విమర్శ కూడా ఎదుర్కుంది. కానీ ఆ విమర్శలపై పీసీ ఏనాడు స్పందించలేదు. అన్నింటిని మౌనంగానే భరించింది. మీ పని మీరు చేసుకోండి...నా పని నేను చేసుకుంటాను అన్న తరహాలోనే వ్యవహరించింది. అలాంటి ప్రియాంక చోప్రా గురించి ఓ ఇంట్రెస్టింగ్ విషయం తెలిసింది. వ్యక్తిత్వంలో తానెంత గొప్పదన్నది తనతో కలిసి పనిచేసిన కోరియోగ్రాఫర్ విక్కీ భరత్యా చెప్పుకొచ్చాడు. ప్రియాంక చోప్రా గ్లోబల్ రేంజ్ నటి అయినా ఎంతో డౌన్ టౌ ఎర్త్. సెట్ లో ఓ సాధారణ మహిళలాగే ఉంటుందట. అక్కడ పనిచేసే అందర్నీ ఎంతో గౌరవంగా చూస్తుందట. స్థాయి తో పనిలేకుండా తన వద్ద అంతా సమానమే అన్న ధోరణితోనే ఉంటుందట. స్థాయి కంటే ఆమె వద్ద మనిషికే ఎక్కువ గౌరవం ఉంటుందని, ఆమె ని రేర్ ఉమెన్ గా కీర్తించాడు. నిజంగా ఇలా ఉండటం అన్నది ఎంతో గొప్ప విషయం. స్థాయి, డబ్బు తో నేటి సమాజంలో కొందరు ఎలా ప్రవర్తి స్తున్నారో చెప్పాల్సిన పనిలేదు.

## ఆమె రేర్ ఉమెన్

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com